## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:88 | శుక్రవారం,అక్టోబరు 24, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మలేసియాలో మోదీ- ట్రంప్ భేటీ లేదు



**మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు ఆసియాన్ సదస్సు జరగనుంది.**

అయితే, ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావడం లేదు. దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, మోదీల మధ్య భేటీ లేనట్లే.
షెడ్యూల్ సమస్యల వల్లే మోదీ ఇందులో పాల్గొనలేకపోతున్నట్లు తెలుస్తోంది. దీంతో మోదీకి బదులుగా విదేశాంగ మంత్రి జైశంకర్ భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తాజాగా ధ్రువీకరించారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ఫోన్‌లో మాట్లాడినట్లు ఆయన ఎక్స్ వేదికగా తెలిపారు. అక్కడ జరగనున్న ఆసియాన్ సదస్సుల్లో వర్చువల్‌గా పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఈ సదస్సు విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పేజీ 2లో

## మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్



బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గరపడుతోన్న వేళ.. మహాగఠ్ బంధన్ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై ఏకాభిప్రాయం కుదిరింది. తేజస్వీ యాదవ్ వైపే భాగస్వామ్య పార్టీలు మొగ్గుచూపాయి . ఆయన నాయకత్వంలో ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. పేజీ 2లో

## సేల్స్‌మ్యాన్ నుంచి డిప్యూటీ సీఎం అభ్యర్థిగా.. ఎవరీ 'వీఐపీ' సహానీ?



బిహార్‌లో సీట్ల సర్దుబాటుపై మల్లగుల్లాలు పడిన విపక్ష ఇండియా కూటమి ఎట్టకేలకు ఓ నిర్ణయానికి వచ్చింది. సీఎం, డిప్యూటీ సీఎం అభ్యర్థులనూ ప్రకటించింది. ఈ క్రమంలో వెనుకబడిన వర్గానికి చెందిన ఓ యువ నేతను డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఆ సామాజిక వర్గాన్ని తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేసింది. పేజీ 2లో

# స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత..

## తెలంగాణ కేబినెట్ నిర్ణయం



హైదరాబాద్: స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లో సెక్షన్ 21(3)ని తొలిగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో సమావేశమైన మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆర్డినెన్స్ ద్వారా పంచాయతీరాజ్, పురపాలక చట్టాల సవరణ చేయనున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పునరుద్ధరణపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.



# అమరావతిలో జనవరి నుంచి క్వాంటం కంప్యూటింగ్ సేవలు: సీఎం చంద్రబాబు




**యూఏఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అబుదాబీలో వివిధ ప్రతినిధులతో సమావేశమయ్యారు.**

- **అబుదాబీ ఛాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈవో మాన్సూరీతో భేటీ అయ్యారు.**
- **ఆంధ్రప్రదేశ్ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా పయనిస్తోందని వివరించారు.**
- **రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.**



యూఏఈ పర్యటనలో భాగంగా రెండో రోజు అబుదాబీలో ముఖ్యమంత్రి చంద్రబాబు.. అబుదాబీ ఛాంబర్ ఛైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈవో మాన్సూరీతో సమావేశమయ్యారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని చెప్పారు.రాజధాని అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయన్న సీఎం.. అమరావతి కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఉంటుందని వివరించారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించారు. రాష్ట్రంలో త్వరలో పర్యటిస్తామని, పెట్టుబడులపై ఆలోచన చేస్తామని ప్రతినిధులు చెప్పారు. అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతోనూ సీఎం భేటీ అయ్యారు. భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు ఏడీఎన్‌ఓసీ ఆసక్తి చూపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం వివరించారు. దక్షిణాసియాకు చేరువగా సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన వ్యూహాత్మక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. పెట్రో కెమికల్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం ఉందని వివరించారు. అబుదాబీలోని పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి బృందం నెట్‌వర్క్ లంచ్‌లో పాల్గొంది.



2లో

## స్నేహం అంటే అత్యాచారానికి లైసెన్స్ కాదు..!



## నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయాలు: పవన్ కల్యాణ్

అమరావతి: స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకొచ్చినట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి కార్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్లస్టర్ విధానం రద్దు చేసి.. 13,351 పంచాయతీలను స్వతంత్ర యూనిట్లుగా చేసినట్లు చెప్పారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల వారికి మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. పంచాయతీల పాలన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కి సహకారం అందించండి



2లో

## కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్: మంత్రి అనగాని సత్యప్రసాద్



2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కేసీఆర్

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.



2లో

## మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొస్తాం: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



2లో

## తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు



2లో

## కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ కార్యాలయ కార్యదర్శి రమేశ్ రెడ్డి.



తన పుట్టినరోజు సందర్భంగాగురువారం అధినేత కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ కార్యాలయ కార్యదర్శి రమేశ్ రెడ్డి.
ఈ సందర్భంగా వారికి అధినేత జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు

**నిజాయితీ, నిబద్దత, క్రమశిక్షణతో పనిచేయండి**

**రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

నీళ్లు..నిధులు.. నియామకాల ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్-2 నియామకాలలో ఎంపికై స్టాంప్స్ %ఽ% రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్‌లుగా నియమితులైన 14మంది అధికారులు గురువారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిని మంత్రిగారు అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి గారు కొత్తగా నియమితులైన సబ్ రిజిస్ట్రర్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్ లను అందజేశారు. మంత్రిగారు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్నకలలు కల్లలై పోయాయని కొత్త ఉద్యోగాలను సృష్టించడం మాట అలా ఉంచితే , ఉద్యోగాల నియామక ప్రక్రియలలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియలలో చోటు చేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్ద పరీక్షా నిర్వహణ వల్ల అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు.

ఈ పరిస్థితులలో ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందువల్లే గత 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగిందని వివరించారు. అంతేగాక నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచన మేరకు వివిధ శాఖల తరపున కార్యాచరణను విస్తృతం చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖలో జీపీవోల నియామకం, హౌసింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ పద్దతిలో దాదాపు 350 మంది ఇంజనీర్లు, సర్వే విభాగంలో 3465 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు.

కొత్తగా ఉద్యోగాలలో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలని, తద్వారా ఉద్యోగానికి న్యాయం చేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖ చాలా జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంటుందని, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీ, నిబద్దత అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాము



సెక్రెటరీయట్ లో మంత్రి తుమ్మల గారిని గురువారం మర్యాద పూర్వకంగా కలసిన పసుపు బోర్డ్ సెక్రెటరీ శ్రీమతి ఎన్. భవానీ
ఈ సందర్భముగా కొత్తగా ఏర్పాటైన పసుపు బోర్డు గత ఆరు నెలలుగా చేపట్టిన కార్యక్రమం వివరాలను మంత్రి గారికి వివరించిన బోర్డు సెక్రెటరీ
ఆయిల్ పామ్ లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాలను పరిశీలించాల్సిందిగా సూచించిన మంత్రి తుమ్మల
ప్రస్తుతం సాగులో ఉన్న రకాలను బదులుగా అధికంగా కుర్క్ మిన్ ఉన్న రకాలను సాగు చేయించె విధంగా ప్రోత్సహించాలని కోరిన మంత్రి తుమ్మలపసుపు ఉత్పాదకాల మార్కెటింగ్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందిగా సూచించిన మంత్రి తుమ్మల కోత అనంతరం ఉపయోగపడే పసుపు ఉడకబెట్టే యంత్రాలు , పాలిషర్స్ , గ్రైండర్లు లాంటి వాటిని రైతులకు సరఫరా చేస్తున్నట్లు తెలపిన సెక్రెటరీ పసుపు రైతు ఉత్పత్తి సంఘాలను గుర్తించి వారికి 23 లక్షల వరకు రాయితీ కల్పించి, కోత అనంతరం పసుపులో అవసరమయ్యే పనిముట్లను ,యంత్రాలను అందిస్తున్నట్లు తెలియచేసిన సెక్రెటరీరైతులకు IPM, పద్దతుల్లో , Organic Certification లో తోడ్పడుతున్నట్లు తెలపిన సెక్రెటరీప్రస్తుతం పసుపును powder రూపంలో ITC , పతాంజలి వంటి వివిద కంపెనీలు సరఫరా చేస్తున్నట్లు వెల్లడి. తూర్పు , మద్యమ దేశాలకు సరఫరా చేసే ఒక ప్రముఖ కంపెనీ 10 ఎకరాల స్థలంలో ప్రాసెసింగ్ యూనిట్ కూడా నిజామాబాద్ లో స్థాపించడానికి ముందుకు వచ్చిందని గౌరవ మంత్రికి తెలియ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గారు మాట్లాడుతూ కుర్క్ మిన్ పసుపులో అధికంగా వచ్చే నూతన రకాల సాగు, పురుగు,కలుపు రకాల వినియోగం తగ్గించడం ద్వారా మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, ఆయిల్ పామ్ లో అంతర పంటగా పసుపు సాగు చేసే అవకాశాల్ని పరిశీలించాల్సిందిగా సూచించారు. పసుపు ఉత్పత్తులకు ఫార్మా మరియు ఆయుర్వేద రంగంలో ఉన్న అవసరాల దృష్ట్యా బోర్డు ద్వారా మార్కెటింగ్ లింకేజీలు కల్పించాలని కోరారు. ఆదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియచేశారు.

## తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటి పేజీ తరువాయి

మెల్‌బోర్న్: తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.

"జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ.3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్‌లో భారత్ నుంచి హైదరాబాద్‌కు మాత్రమే స్థానం దక్కింది. బయో డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ వనరులు అందించేలా యువతను తీర్చిదిద్దుతున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కి సహకారం అందించండి

మొదటి పేజీ తరువాయి

**రాష్ట్రాభివృద్ధి లక్ష్యసాధనకు ఏపీతో కలిసి పనిచేయండి**

**ఏఐ, సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాభివృద్ధిలో భాగస్వామ్యం వహించండి**

**యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ ను సందర్శించిన మంత్రి నారా లోకేష్**

రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం (యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్) ను సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్మా జాన్సన్, డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (గ్లోబల్, కల్చర్ అండ్ ఎంగేజ్ మెంట్) ప్రొఫెసర్ మైఖేల్ వెస్లీ, డీన్ ఆఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ జెన్నీఫర్ బాలింట్, డీన్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ మారెక్ టెసార్, డీన్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ ఐటీ ప్రొఫెసర్ అంపలవనపిళ్లై (థాస్) నిర్మలథాస్, డీన్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ మోయిరా ఓ'బ్రియన్ తదితర ఎగ్జిక్యూటివ్ లు లోకేష్ కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్వాంటమ్ పరిశోధనలు, ఉపాధ్యాయ శిక్షణపై వర్సిటీ ఉన్నతస్థాయి బృందంతో మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం, విశ్వ విద్యాలయాలతో కలిసి కృత్రిమ మేధస్సు (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) వంటి అధునాతన సాంకేతికలపై స్థిరమైన పద్ధతుల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. క్వాంటమ్ టెక్నాలజీ రీసెర్చ్ కు సహకరించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో సంయుక్త పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసి రాష్ట్రాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగస్వామ్యం వహించండి. పంట దిగుబడులు, వాటర్ మేనేజ్ మెంట్, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచడంపై ఏపీలోని ఆచార్య ఎన్ జి రంగా విశ్వవిద్యాలయంతో కలిసి పరస్పర సహకారంతో పరిశోధనలు నిర్వహించండి. స్థానిక సంస్థలను భాగస్వాములుగా చేసి డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్, టెలీ మెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపర్చేందుకు సహకారం అందించండి. స్మార్ట్ సిటీ ప్లానింగ్, వ్యర్థ నిర్వహణ, పునరుత్పాదక శక్తి రంగాల్లో నైపుణ్యాలను పంచి ఆంధ్రప్రదేశ్ పట్టణ అభివృద్ధి లక్ష్యాల సాధనకు మద్దతుగా నిలవాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## స్నేహం అంటే అత్యాచారానికి లైసెన్స్ కాదు..!

మొదటి పేజీ తరువాయి

పోక్సో కేసు విచారణలో భాగంగా దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. స్నేహం అంటే అత్యాచారం చేయడానికి లైసెన్స్ కాదని పేర్కొంది. తామిద్దరం స్నేహితులమని పేర్కొంటూ.. నిందితుడు ముందస్తు బెయిల్ కోరిన నేపథ్యంలో కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.
మైనర్ అయిన బాధితురాలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. కొన్నేళ్లుగా నిందితుడితో ఆమెకు పరిచయం ఉంది. ఆమెను అతడు తన స్నేహితుడి ఇంట్లో బంధించి, కొట్టి, లైంగికంగా వేధించాడు. ఈ విషయాన్ని ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించాడు. అయితే తామిద్దరం ఇష్టపూర్వకంగా ఆ బంధాన్ని కొనసాగించామని, ఎఫ్ఐఆర్ నమోదులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని నిందితుడు కోర్టును ఆశ్రయించాడు. దీనిపై తాజాగా విచారణ జరిగింది. జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ఈ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు.
గతంలోనూ నాలుగుసార్లు ఈ అభ్యర్థనను కోర్టు తిరస్కరించినప్పటికీ.. అతడు విచారణలో భాగం కాకపోవడాన్ని ప్రశ్నించారు. "బాధితురాలు, నిందితుడు స్నేహితులే అయినప్పటికీ.. బాధితురాలిపై పదేపదే అత్యాచారం చేయడానికి, స్నేహితుడి ఇంట్లో బంధించేందుకు, కనికరం లేకుండా కొట్టేందుకు స్నేహం ఎలాంటి లైసెన్స్ ఇవ్వదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఎఫ్ఐఆర్ నమోదు అలస్యమైందంటూ నిందితుడు చేసిన వ్యాఖ్యను తోసిపుచ్చింది. "భయం, తన మనసుకు తగిలిన గాయం కారణంగా ఈ ఘటన గురించి తల్లిదండ్రులకు చెప్పడానికి బాధితురాలు సంకోచించడం సహజమే" అని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణల తీవ్రత దృష్ట్యా బెయిల్ అభ్యర్థనను తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది.
ఆయనే వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ వ్యవస్థాపకుడు 'ముకేశ్ సహనీ'. కొన్నేళ్ల క్రితం రాష్ట్ర రాజకీయాల్లో దూకుడుగా వ్యవహరించిన ఆయన .. విపక్షం తరపున మరోసారి కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యారు.

**ఎవరీ సహనీ..?**

ముకేశ్ సహనీ దర్భంగాలో ఓ మత్స్యకారుల కుటుంబంలో 1981లో జన్మించారు. 19వ ఏట ముంబయికి వెళ్లి సేల్స్‌మ్యాన్‌గా పనిచేసిన ఆయన.. కొంతకాలానికి స్టేజ్ డిజైనర్‌గా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. ముకేశ్ సినీవరల్డ్ పేరుతో ఓ చిన్న కంపెనీని స్థాపించి సినీ పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకున్నారు. నిషాద్ (పడవలు నడిపే, జాలర్లు) వర్గానికి చెందిన ఈయన.. పట్నా, దర్భంగాలలో పలు సేవా కార్యక్రమాలు మొదలుపెట్టి తన సామాజిక వర్గం 'మల్లా కుమారుడు' (%బాశీఅ శీట మీఖ్రీశ్రీఖష్ట్ర%)గా తనదైన ముద్ర వేసుకున్నారు. మల్లా.. నిషాద్ వర్గంలో ఉప కులంగా ఉంది. రాష్ట్రంలో నిషాద్‌ల జనాభా 9.6శాతంగా ఉండగా, సహనీకి చెందిన మల్లాలు 2.6శాతంగా ఉన్నట్లు అంచనా.

**కాషాయ ఆగ్రహానికి గురై..**

ప్రధాని మోదీ చొరవతో 2015 అసెంబ్లీ ఎన్నికల సమయంలో భాజపాకు మద్దతుగా ప్రచారం చేసిన సహనీ.. తదనంతరం నిషాద్ వర్గ నాయకుడిగా ఎదిగారు. అయితే, తమ వర్గానికి ఎస్పీ హోదా కల్పిస్తామని ఇచ్చిన హామీ నేరవేర్చకపోవడంతో కాషాయ పార్టీకి ఆయన దూరమయ్యారు. అదే ఏడాది నిషాద్ వికాస్ సంఘ్ పేరుతో తన సామాజిక వర్గాన్ని ఏకీకృతం చేసే ప్రయత్నం చేశారు. 2018లో వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ (%ఎఖా%)ని స్థాపించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌లో చేరి పోటీ చేసినప్పటికీ ఖాతా తెరవలేదు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఎన్డీయే కూటమి తరఫున పోటీ చేయగా.. వీఐపీ తరఫున నలుగురు అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల్లో ఓడిపోయిన సహనీకి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన భాజపా.. పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి పదవి అప్పగించింది. అయితే, ఆ పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే మరణించడం, మరో ముగ్గురు 2022లో భాజపాలో చేరిపోవడంతో పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. సహనీ ఎమ్మెల్సీ పదవి కూడా ముగియడం, మరోసారి భాజపా అవకాశం ఇవ్వకపోవడంతో ఆయన మంత్రి పదవికి దూరమయ్యారు.

**అదే వ్యూహం..**

మహాగఠ్‌బంధన్‌లో ప్రధాన పార్టీలుగా ఉన్న ఆర్జేడీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ (ఎంఎల్) లిబరేషన్‌లు సీట్ల పంపకాల కోసం కుస్తీ పడ్డాయి. ఈ నేపథ్యంలో నిషాద్ వర్గానికి మరింత చేరువయ్యేందుకు ప్రయత్నించిన విపక్ష కూటమి.. వీఐపీని తమవైపు తిప్పుకునేందుకు వ్యూహాలు రచించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం ద్వారా గతంలో ఎన్డీయే వైపు మొగ్గు చూపిన ఈ వర్గం ఓటర్లు ఈసారి తమకు మద్దతుగా నిలుస్తారని విపక్ష ఇండియా కూటమి ఆశిస్తోంది.

## మలేసియాలో మోదీ- ట్రంప్ భేటీ లేదు

మొదటి పేజీ తరువాయి

ఈ ఆసియాన్- భారత్‌ల వ్యూహాత్మక భాగస్వామ్య బలోపేతానికి ఎదురుచూస్తున్నట్లు రాసుకొచ్చారు. ఈ సదస్సుకు వెళ్లని నేపథ్యంలో కంబోడియా పర్యటన కూడా వాయిదా పడింది. ఇక, ఈ సదస్సుకు ట్రంప్‌తో సహా అనేక దేశాల నాయకులు హాజరుకానున్నారు. భారత ప్రధాని గైర్హాజరు నేపథ్యంలో మోదీ, ట్రంప్‌ల భేటీ కూడా జరగదు.
భారత్, పాక్ సంబంధాలపై చర్చించాం
ఈ ఆసియాన్‌లో మలేసియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. గత కొన్నేళ్లుగా భారత్- ఆసియాన్‌ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు గణనీయంగా పెరిగాయి. వాణిజ్యం, పెట్టుబడి రంగాలతో పాటు భద్రత, రక్షణల్లో సహకారంపై దృష్టి సారించాయి.

## మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

మొదటి పేజీ తరువాయి

సీఎం అభ్యర్థి గురించి గురువారం అధికారిక ప్రకటన వెలువడింది. బిహార్ రాజధాని పట్నాలో దీనికి సంబంధించి మీడియా సమావేశం జరిగింది. "తేజస్వీయాదవ్ మా కూటమి అభ్యర్థి. మరి మీ అభ్యర్థి ఎవరు..?" అని ఎన్డీయేకు మహాగఠ్‌బంధన్ సవాల్ విసిరింది. సీఎం ఫేస్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిని విపక్ష కూటమి ప్రకటించడం గమనార్హం. వికాస్‌శీల్ ఇన్‌సాన్ పార్టీ వ్యవస్థాపకుడు ముకేశ్ సహనీ డిప్యూటీ సీఎం అభ్యర్థి అని కాంగ్రెస్ నేత అశోక్ గహ్లోత్ వెల్లడించారు. ఇదిలాఉంటే.. ఈ ప్రెస్‌మీట్ పోస్టర్లలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఫొటో కనిపించలేదు. కేవలం తేజస్వి ఫొటో మాత్రమే దర్శనమిచ్చింది. "ఇది సంయుక్త మీడియా సమావేశమా..? కానీ ఒక్క ఫొటోనే ఉంది. కాంగ్రెస్, రాహుల్‌కు వారి స్థానమేంటో చూపించారా..?" అని భాజపా వ్యంగ్యాస్త్రాలు విసిరింది.
కాగా.. కాంగ్రెస్ 61 స్థానాల్లో పోటీకి దిగింది. ఆర్జేడీ 143 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించగా.. సీపీఐ తొమ్మిది, సీపీఐ (ఎం) నాలుగు స్థానాల్లో బరిలోకి దిగాయి. ఎనిమిది స్థానాల్లో.. కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్ష పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. దీంతో ఆయా స్థానాల్లో కూటమి అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది (%దీఅష్ణ్మఖీ ౚాంంవఎశ్రీఎ జుశ్రీవఛ్షిఅశీఅం%). ఈ పరిణామంతో కూటమిలో చీలిక వచ్చిందనే వదంతులకు బలం ఏర్పడింది. అయితే, కూటమి పార్టీలు తమలో తాము పోటీపడతాయా, సయోధ్య కుదుర్చుకొని ఉమ్మడి అభ్యర్థులను నిర్ణయిస్తాయా అనేది ఆసక్తికరంగా మారింది.

## కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్: మంత్రి అనగాని సత్యప్రసాద్

మొదటి పేజీ తరువాయి

మంగళగిరి: కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగనే అని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు అంత కోపం ఎందుకుని ప్రశ్నించారు. ప్రజలకు మేలు జరుగుతుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని నిలదీశారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.
"రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కష్టపడుతున్నారు. విశాఖను ఐటీ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నారు. వైకాపా నేత జోగి రమేశ్‌తో నకిలీ మద్యం కేసు నిందితుడు జనార్థన్‌రావు మాట్లాడింది నిజం కాదా? తప్పు చేసినవారు ఎవరైనా మా పార్టీ ఊరుకోదు. మా పార్టీ నేతలు తప్పు చేసినా వెంటనే చర్యలు తీసుకుంటారు. నాణ్యమైన మద్యం సరఫరా చేసేందుకు మేం అనేక చర్యలు తీసుకున్నాం. జూదంపై జగన్ ఇప్పుడు మాట్లాడుతున్నారు.. మీ హయాంలో ఏం చేశారు? గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు.. మా నియోజకవర్గంలో జూదం జరుగుతోందని లేఖ రాస్తే కనీస స్పందనలేదు. జూదం ఎక్కడ జరిగినా కూటమి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటుంది. పార్ట్‌టైమ్ విజిటర్‌గా వచ్చి మాపై దుష్ప్రచారం చేయడం తగదు" అని విమర్శించారు.

## మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు తీసుకొస్తాం

మొదటి పేజీ తరువాయి

శ్రీకాకుళం: పొరపాటున బంగ్లాదేశ్ సముద్ర జలాల్లో ప్రవేశించి అక్కడి నేవీ అధికారులకు చిక్కిన విజయనగరం జిల్లా మత్స్యకారులను క్షేమంగా స్వస్థలాలకు చేరుస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈ విషయంపై బుధవారం రాత్రి విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మత్స్యకారులను తిరిగి రప్పించేందుకు బంగ్లాదేశ్ ఎంబసీ, అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు బుధవారం తెల్లవారుజామున బంగ్లాదేశ్ జలాల్లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిని తిరిగి రప్పించేందుకు కేంద్రమంత్రి చర్యలు చేపట్టారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

ఎర్రవల్లి: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.
"కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## మూసారాంబాగ్ వద్ద మూసీపై పాత వంతెన కూల్చివేత

హైదరాబాద్: మూసీ నదిపై మూసారాంబాగ్ వద్ద ఉన్న పాత వంతెనను జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేశారు. ఇటీవల మూసీ వరదలకు పాత వంతెన పూర్తిగా దెబ్బతిని రవాణాకు అనుకూలంగా లేకపోవడంతో గత కొన్ని రోజులుగా రాకపోకలు నిలిపివేశారు. వరద కారణంగా వంతెనకు క్రాక్స్ రావడం, రెయిలింగ్ పెచ్చులూడి పోవడం, అక్కడక్కడా ఇనుపరాడ్లు తేలి ప్రమాదకర స్థితిలో ఉండటంతో జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు వంతెను పూర్తిగా పరిశీలించి మూసివేశారు.
ట్రాఫిక్ పోలీసులు సైతం వంతెనపై రాకపోకలకు అనుమతులు నిలిపివేశారు. ఈ క్రమంలో ముందస్తుగా పాత వంతెనపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పూర్తిగా కూల్చివేస్తున్నారు. పాత వంతెన స్థానంలో కొత్తగా మరో వంతెన నిర్మాణానికి జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం అంబర్ పేట వైపు వెళ్లే వాహనాలను గోల్నాక వంతెన మీదుగా దారి మళ్లించారు. పాత వంతెన కూల్చివేతతో కాలినడకన వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త వంతెన పూర్తి చేశాకే పాత వంతెన తొలగించాలని కోరుతున్నారు

# రాచకొండ కాల్పుల ఘటనపై ఎల్కతుర్తి బీజేపీ ఆగ్రహం

- ఎమ్ఐఎమ్ గుండాలకు దీటుగా సమాధానం ఇస్తాం
- ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్



**జనసముద్రం 23 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**
రాచకొండ కమిషనరేట్ పరిధిలో గోశాల నిర్వాహక ప్రతినిధి సోనూ సింగ్‌పై జరిగిన కాల్పుల ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు.రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని, నేరస్తులు తుపాకీలు ఊపుతూ తిరగడం ప్రభుత్వ వైఫల్యమని ఆయన విమర్శించారు. గోశాల నిర్వాహకుడు సోనూ సింగ్‌పై దాడి హీనకృతం. మేము ఎమ్ఐఎమ్ గుండాలకు దీటుగా సమాధానం ఇస్తాం. బీజేపీ వెనక్కి తగ్గదు. దేశద్రోహులకు, దుర్మార్గులకు గట్టి బుద్ధి చెప్పే శక్తి ఒక్క బీజేపీకే ఉంది అని శ్రీకాంత్ యాదవ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోందని, మతపరమైన ద్వేషంతో శాంతి భద్రతలను భ్రష్టు పట్టించే కుట్రలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల రక్షణ ప్రభుత్వ ధర్మం. కానీ ఆ బాధ్యతను నిర్వర్తించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు అని మండిపడ్డారు.సోనూ సింగ్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, ధర్మాన్ని కాపాడడం, దౌర్జన్యాలను ఎదుర్కోవడం బీజేపీ కర్తవ్యం. సోనూ సింగ్‌పై దాడి అంటే గోమాత గోశాలపై దాడి చేసినట్టే. ఆ హింసా శక్తులకు బీజేపీ భయపడేది కాదు ప్రతి బీజేపీ కార్యకర్త దేశభక్తితో నిండిన సింహం అని హెచ్చరించారు.

# రాష్ట్రస్థాయి బాక్సర్ ఎం.డి. అఫ్రిన్‌కి అభినందనలు



**జనసముద్రం న్యూస్ 23 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండలానికి చెందిన ప్రతిభావంతమైన క్రీడాకారిణి ఎం.డి. అఫ్రిన్ రాష్ట్రస్థాయిలో సత్తా చాటింది. హనుమకొండలో ఇటీవల నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ అండర్%-%17 బాల, బాలికల రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో అఫ్రిన్ అద్భుత ప్రతిభ కనబరుస్తూ బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా హనుమకొండ డీఎస్‌ఏ ఖేలో ఇండియా సెంటర్‌లో డివైఏఎస్ఓ గుంగులోతు అశోక్‌కుమార్ ఆమెను అభినందించారు. అఫ్రిన్‌ను శిక్షణ ఇచ్చిన ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ దేవరకొండ ప్రభుదాసును కూడా ప్రత్యేకంగా సన్మానించారు.డివైఏఎస్ఓ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, అఫ్రిన్ అక్టోబర్ 27న అరుణాచల్ ప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి (నేషనల్) బాక్సింగ్ పోటీల్లో పాల్గొననుందని తెలిపారు.అఫ్రిన్ విజయం పట్ల ఎల్కతుర్తి ప్రజలు గర్వం వ్యక్తం చేస్తూ, ఆమె జాతీయస్థాయిలో కూడా బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు.

# శంకరపట్నం లో కోర్టు ఏర్పాటు కు ముద్ర వేసిన హైకోర్టు

- హరికృష్ణ గౌడ్ కృషి ఫలించింది



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 23**
శంకరపట్నం మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కం జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక న్యాయవాది బొంగోని హరికృష్ణ గౌడ్ తెలంగాణ హైకోర్టుకు సమర్పించిన వినతిపత్రం స్పందన పొందింది.హరికృష్ణ గౌడ్ అక్టోబర్ 10, 2025న హైకోర్టులో వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు, శంకరపట్నం మండలంలో కోర్టు అవసరంపై విచారణ జరపాలని హుజురాబాద్ కోర్టుకు ఆదేశాలు పంపించింది.ఈ సందర్భంగా మాట్లాడిన అడ్వకేట్ హరికృష్ణ గౌడ్, “శంకరపట్నం మండల ప్రజలు ఇప్పటివరకు న్యాయసేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కోర్టు ఏర్పాటు అయితే ప్రజలకు న్యాయం అందుబాటులోకి వస్తుంది, ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతమవుతుంది” అని తెలిపారు.ప్రజా ప్రయోజన దృష్ట్యా హైకోర్టు స్పందించడంపై స్థానిక ప్రజలు, న్యాయవాద వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం అన్ని విధాలగా ఆదుకోవాలి...



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్...**
సీపీఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను లిఎర్రుపాలెం మండలంలోని గుంటుపల్లి గోపవరం,కొత్త గోపవరం గ్రామలలో పత్తి,మిర్చి, వారి పంట పొలాలను సిపిఎం పార్టీ బృందం పరిశీలించారు. రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్న లిసీపీయం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్యలిమాట్లాడుతూ గతంలో నీటి కొరతతో, ఇప్పుడు ఆకల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే ఏ పంటకు ఈ అకాల వర్షాల వల్ల దిగుబడి వచ్చే పరిస్థితి లేదని వ్యవసాయ శాఖ ఇతర శాఖలతో పంటల సర్వే చేసి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం కింద ఇవ్వాలని గతంలో కొనుగోలు చేసిన ఒడ్లు బోనస్ ఇంకా పడక రైతులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ బోనస్ ని రైతు ఖాతాలో వేయాలన్నారు. అధిక వర్షాలు అకాల వర్షాలు అతివృష్టి కారణంగా రైతు పండించే అన్ని రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతుల ఆత్మహత్యలు నివారించాలంటే మధిర నియోజకవర్గన్ని కరువు నియోజకవర్గంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లమోతు హనుమంతరావు, మెడ గాని తిరుపతిరావు, మందడపు ప్రభాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి :తహసిల్దార్ రాంబాబు



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తహసీల్దారు రాంబాబు సూచించారు మహిళా శక్తి లో భాగంగా గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిరాక్స్ షాపును ఆయన తహసిల్దార్ రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు కమిషనర్ సంపత్ కుమార్ ఏపియం సత్యనారాయణ రాజు, మాజీ సర్పంచ్ పులి బండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకుల దుంపా వెంకటేశ్వర రెడ్డి ఐకెపి సీసీలు రమాదేవి, పుల్లయ్య, మురళి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, భారతి, సీఈఓ శ్రీనివాసరావు, గ్రామ దీపికలు దారెల్లి రమాదేవి, లబ్ధిదారు కొరకప్పు నాగమణి, మండల సమైక్య అధ్యక్షురాలు కొట్టే విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్ల ను టెట్ మినహాయించాలి

- పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ



**జగిత్యాల అక్టోబర్ 23 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 (2) ను సవరించి ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టియుటిఎస్ జగిత్యాల్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు.ఈరోజు పెగడపెల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బతికేపల్లి లో ఈ నెలలో పదవి విరమణ పొందుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్లాడి భారతి సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్య హక్కు చట్టం అమలు కాకముందు 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని సవరించాలని కోరారు.ఈ సందర్భంగా భారతి సేవలను కొనియాడారు. అనంతరం భారతి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సులోచన,పెగడపెల్లి ప్రధానోపాధ్యాయులు లలిత,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నాగరాణి,పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మునీందర్, శ్రీధర్ ,పంచాయతి రాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు అబ్దుల్ జమీల్, రమేష్, నరేష్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం:- చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య



**చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23**
మొయినాబాద్ మునిసిపాలిటీ చిలుకూరు, హిమాయత్ నగర్ మరియు మొయినాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు “కాలే యాదయ్య” గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతిపేదవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుందన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్ల హక్కుల రక్షణకు కృషి సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్



**జగిత్యాల అక్టోబర్ 23 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
సీనియర్ సిటిజెన్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో టాస్కా జిల్లా స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర సంఘానికి ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికయిన మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికయిన రిటైర్డ్ తహసీల్దార్ పి.హన్మంత్ రెడ్డి లకు పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధుల సమస్యల పరిష్కారం,సంక్షేమము కోసం ప్రత్యేకంగా సీనియర్ సిటిజెన్స్ కమిషన్ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.ఆ కమిషన్ చైర్మన్ గా తమ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావును నియమించాలన్నారు. వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ఉద్యోగుల వేతనాల లో నుంచి ప్రతి నెల 10శాతం మినహాయించి ఆ తల్లిదండ్రులకు అందజేసేలా చట్టం తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం.డీ. యాకూబ్,కోశాధికారి,వెల్ముల ప్రకాష్ రావు,ఆర్గనై జింగ్ కార్యదర్శులు పి.అశోక్ రావు,కే.సత్యనారాయణ,పట్టణ అధ్యక్షులు మానాల కిషన్,బీసీ మహిళా జేఏసి అధ్యక్షురాళ్లు కస్తూరీ శ్రీమంజరి,గంగము జలజ,సీనియర్ సిటిజన్స్ మహిళా కార్యదర్శి బి. కరుణ, మండల అధ్యక్షురాలు రాధ, మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు కొక్కుల ఆంజనేయులు, మైనారిటీ నేతలు జాఫర్, యాకూబ్ హుస్సేన్, సయ్యద్ యూసుఫ్, వజీర్, ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి దిశగా ముందుకు సాగుతం జగిత్యాల శాసనసభ్యులు



**జగిత్యాల అక్టోబర్ 23 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల పట్టణ 38వ వార్డులో 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు,37 వ వార్డులో 10 లక్షలతో డ్రైన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ అంతకముందు 38వ వార్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డి ఈ ఆనంద్,ఏ ఈ అనిల్,టీపిఎస్ శ్రీకర్,మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, సంధ్య కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ నాయకులు నకుమల్ల లక్ష్మి నారాయణ, పోతునుక మహేష్,రాజు,వెన్నెల నరేందర్, భరత్,ఓం ప్రకాష్,దాసరి సుభాష్, అజీజ్,అనిల్, ఆడేపూ సత్యం,చారి,మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ ను పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తా

- సామాజిక సేవా కార్యక్రమాల తోనే ప్రజల్లో గుర్తింపు
- సేవ చేయాలని లక్ష్యం తోనే రాజకీయాల్లోకి వచ్చాను
- జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల అక్టోబర్ 23 జన సముద్రం జిల్లా ప్రతినిధి**
జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి హాజరై ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే. ఎమ్మెల్యే మాట్లాడుతూ... సామాజిక సేవా తోనే రాజకీయాల్లోకి రావడం జరిగింది. అనునిత్యం ప్రజల్లో ఉండి బీర్పూర్ మండలం అభివృద్ధికి కృషి చేస్తా. దేవస్థానాల్లో రాజకీయాలకు స్థానం లేదు.రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉన్న నిత్యం సేవ చేస్తా ,మన హిందూ మతాన్ని ప్రేమిస్తూ అన్ని మతాలను గౌరవించి అన్నదమ్ముల వలె కలిసి ఉండాలి.. మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే బాధ్యత అందరిపైనా ఉంది. కుల మత రాజకీయాల విషయంలో ప్రజలు ఆలోచన చేయాలి. బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది. మరింత అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా... భక్తులు దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు కృషి చేయాలని కోరారు.. బీర్ పూర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తా అని,టూరిజం శాఖ మంత్రి తో మాట్లాడి 1 కోటి నిధులు మంజూరుకు కృషి చేస్తానని,పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తన వంతుగా ఆలయ అభివృద్ధి కి 1 లక్ష విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఈఓ శ్రీనివాస్,ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్,యశోద రమేష్ ,గుమ్మడి రమేష్, పూదూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ,చెన్న గంగాధర్,సామ్రాట్, భీమనాతి లవన్,అల్లెపు సురేందర్,మండల నాయకులు ,తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ పవర్ సరఫరా చేసే విద్యుత్తు లైన్ల ఏర్పాట్లపై పరిశీలన.



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి //గద్దల కళ్యాణ్..**
మధిర సబ్ డివిజన్ పరిధిలో ఎర్రుపాలెం మండలం వెంకటాపురం సబ్ స్టేషన్ కు అనుసంధానంగా సోలార్ విద్యుత్తు అందించే క్రమంలో భాగంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ విద్యుత్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు రాజుపాలెం గ్రామ రెవిన్యూ పరిధిలో ప్రస్తుతం ఉన్న వెంకటాపురం సబ్ స్టేషన్ కు సమీపంలో ఏర్పాటు చేయనున్న సోలార్ పవర్ ప్లాంట్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును సరఫరా చేసేందుకు ఏర్పాటు చేయబోయే విద్యుత్తు లైన్స్ ను ఖమ్మం సర్కిల్ ఎస్ ఈ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లిమహిళా స్వయం సహాయక గ్రూపులకు ఆర్థిక స్వాలంబ చేకూర్చే విధంగా ఎస్ జి హెచ్ గ్రూప్ నిర్వహణలో ఏర్పాటు చేసే ఈ ప్లాంట్ ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి గావించి దానిని వెంకటాపురం సబ్ స్టేషన్ కు అనుసంధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడిఈ అనురాధ, సర్కిల్ ఆఫీస్ కమర్షియల్ ఏడిఈ నాగమల్లేశ్వరరావు, ట్రాన్స్ఫార్మర్స్ ఏఈ భోజ్య, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జి. అనూష, ఎర్రుపాలెం మండల

# మేలైన పచ్చి మేత పశు గ్రాసాల పాడి తో ఆర్థికాభివృద్ధి



**జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి//గద్దల కళ్యాణ్..**
మధిర మండలంలో ఈరోజు చిలుకూరు, నిదానపురం, మడుపల్లి గ్రామాలలో అన్ని పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాలు పశు వైద్య అధికారి ఉమా కుమారి ప్రారంభించి శిబిరాలను సందర్శించారు ఈ సందర్భంగా పశు పోషకలనుద్దేశించి ముఖ్యంగా గ్రామాలలో సన్న కారు చిన్న కారు రైతులు తక్కువ పెట్టుబడితో పాడి పశువులను శాస్త్రీయ పద్ధతిలో మేలైన పశుగ్రాసాలతో మేపినట్లైతే అధిక పాల దిగుబడితో ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు కావున ప్రతి రైతు తమ పశువులకు వ్యాధి నిరోధక గాలికుంటు వ్యాధి రాకుండా పశు వైద్య సిబ్బందితో టీకాలు వేయించాలని ఈ సందర్భంగా తెలిపారు

# భువనగిరి ఫైర్ స్టేషన్‌లో జీనియస్ పాఠశాల విద్యార్థుల అధ్యయన యాత్ర



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా: భువనగిరి, అక్టోబర్ 22, 2025 (బుధవారం)**
జీనియస్ పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు ఈరోజు భువనగిరి ఫైర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీ మధుసూదన్ రెడ్డి గారు విద్యార్థులకు అగ్నిప్రమాదాలు ఎన్ని విధాలుగా సంభవిస్తాయో, వాటిని ఎలా నియంత్రించాలో, అగ్నిప్రమాదాలు రాకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే ప్రమాదకర పరిస్థితుల్లో, ముఖ్యంగా నీటి ప్రవాహంలో చిక్కుకున్నప్పుడు ఎలా రక్షిస్తారో వివరించారు. అలాగే ఫైర్ స్టేషన్ సిబ్బంది విజయ్ మల్లికార్జున రావు (ఫైర్ ఫైటర్ %ఒ% టెక్నికల్ ఆఫీసర్), సాయికుమార్ (అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్), ఆసిఫా (ఫైర్ ఫైటర్), సుమన్ గోపాల్ గార్లు విద్యార్థులకు అగ్నిప్రమాద సమయంలో రక్షణ చర్యలపై ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జీనియస్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి బి. స్వర్ణలత మాట్లాడుతూ “ఇలాంటి ప్రాక్టికల్ కార్యక్రమాలు విద్యార్థుల్లో అవగాహన పెంచి, ప్రమాద సమయంలో తమరిని తామే రక్షించుకోవడం మరియు ఇతరులను సహాయపడే ధైర్యాన్ని ఇస్తాయి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల. ఉపాధ్యాయులు ఫాతిమా, ఎ. రాజు, బి. జ్యోతి మరియు పి.ఇ.టి. కొండ్రెడ్డి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# త్వరలో పెండింగ్ బకాయిలు, డిఎ , పిఆర్సి సాధించి తీరుతాం ...



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందించాల్సిన పెండింగ్ బకాయిలు, డిఎ ,పిఆర్సిని త్వరలో సాధించి తీరుతామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలో జరిగిన జిల్లా సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగు పడటానికి అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూనే, ఉపాధ్యాయుల ఆత్మగౌరవం కాపాడడం కోసం ముందు ఉంటామని అన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రాథమిక పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తూనే, సిపిఎస్ రద్దు కోసం పోరాటం చేస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశం ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్, జిల్లా గౌరవాధ్యక్షుడు వీరారెడ్డి, మాసపత్రిక ప్రధాన సంపాదకులు జగన్మోహన్ గుప్త, క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఆడిట్ కమిటీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పత్రిక సంపాదకులు ధర్మారం వెంకటయ్య, జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఏం ఉపేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామేశ్వర్ గౌడ్, ఆనందరెడ్డి, ఉపేందర్ రావు, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చౌరస్తా వద్ద ఎంఐఎం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం గారి ఆధ్వర్యంలో ఎంఐఎం గుండాలు గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను కాల్పులు జరిపి తీవ్రంగా గాయపడటం పోలీసుల నిర్లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా వారిని అరెస్ట్ ను ఖండిస్తూ భువనగిరి పట్టణ వినాయక చౌరస్తా వద్ద ఎంఐఎం ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ గోవు హిందువులకు తల్లి వంటిదని అటువంటి గోమాతను రక్షించే సందర్భంగా గోరక్షకులు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం లో తీవ్రమైన దాడులకు గురవుతున్నారని ఎంఐఎం గూండాలు కాంగ్రెస్ ప్రభుత్వం రెచ్చిపోయి దాదాగిరీ చేస్తూ తుపాకులతో బెదిరిస్తూ ఈరోజు గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను ను కాల్చడం ప్రభుత్వ పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యమని ఎంఐఎం గుండాలకు భయపడే ప్రభుత్వం పనితీరును భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , సుర్వి శ్రీనివాస్ గౌడ్ గల, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ ,పట్నం శ్రీనివాస్ ,ఆకవరం వై జయంతి కోళ్ల బిక్షపతి, పట్నం కపిల్ , రత్నపురం శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కొల్లోజు శ్రవణ్ కుమార్, తాడూరి బాల శంకర్, తాడూరి రాజు, ఉషా కిరణ్, నాగరాజు, ఎదగాలి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏలగల రాజయ్య ను ఆపరేషన్ చేయించుకున్న ప్రభుత్వ ఐలయ్య పరమర్శించారు.....



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎలుగల రాజయ్య సిఎన్ఎన్ మోకాలు నొప్పితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న తనను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య వారి ఇంటికి వెళ్లి మోకాలు బాధతో ఇబ్బంది పడుతున్న రాజయ్య గారిని పరామర్శించారు వీరి వెంట ఆలేరు మార్కెట్ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి పిసిసి కార్యదర్శి పలుగుల శ్రీనివాస్ డిసిసి ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి ఐషర్ షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి బోనగిరి ఎమ్మెల్యే పి ఏ సంతోష్ రెడ్డి యాదగిరి దామోదర్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రంన్నీ ఐకేసి సెంటర్లు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు.....



**జన సముద్రం న్యూస్:**
రైతులు తాము పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలి... భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీ రేఖ బాబురావ్ అన్నారు. బుధవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతు బంధావుడు బడుగు బలహీన వర్గాల రైతుల నేస్తం మన ప్రియతమ నాయకులు కుంభ అనిల్ కుమారెడ్డి రైతులకు సకాలంలో అకౌంట్లో నగదు జమ చేయడంలో భువనగిరి నియోజకవర్గాన్ని ముందు వరసలో ఉంచాడని అన్నారు కావున రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించే ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదే శించారు. ఆరు నెలలు కమించి పండించిన ధాన్యం వర్షాల కారణంగా తడవ కుండా రైతులు టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం నమాత్ పల్లి నుండీ మొదలై నందనం, బోల్లేపల్లి, ఏటీపీ తండ, సూరెపల్లి, పచర్లబోడ్ తండా, రెడ్డి నాయక్ తండా, అనాజీ పూర్ మొత్తం 8 గ్రామాల లో ఐకేపీ కేంద్రాల ను ప్రారంభించారు.. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, చిన్నం శ్రీనివాస్,తాడరి నరసింహ, పిట్టల రజిత, రంగ కృష్ణ,తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఎలిమినేటి కృష్ణారెడ్డి , బ్లాక్ ప్రెసిడెంట్ చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పకీరు కొండల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్ ,నమాత్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లంల జంగయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి సురేష్ రెడ్డి , చుక్క స్వామి, కొండాపురం గణేష్, గుమ్మడిల్లి రమేష్, నల్గొండ ప్రభాకర్, కరుణాకర్, నర్రా చంద్రశేఖర్, కొండాపురం బాలరాజు, భూక్య రమేష్, చెవ్వలా నరేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, రైతులు, అందరు పాల్గొని ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాల ప్రారంభ కార్యక్రమని విజయవంతం చేశారు.

# నిరుపేదలకు ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తాం

- బియూత్ కాంగ్రెస్ నాయకులు, ఫార్మసీ అసోసియేషన్ మెంబర్ పార్వతి భాస్కర్





**షాబాద్ : జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23**
నిరుపేదలకు ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తానని యూత్ కాంగ్రెస్ నాయకులు, ఫార్మసీ అసోసియేషన్ మెంబర్ పార్వతి భాస్కర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగర్ కుంట గ్రామంలో మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్, బాలాజీ మెడికల్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో గ్రామంలోని 60 మందికి పైగా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్వతి భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి సహాయ సహకారాలతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసామన్నారు. గ్రామంలోని నిరుపేదలకు అండగా ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం విధులు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగర్ కుంట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పార్వతి విజయ్ నాయకులు హైమద్, వైద్య సిబ్బంది, గ్రామస్తు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం మడికొండలో నిర్వహణ

● పాల్గొన్న ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్

జనసముద్రం న్యూస్ 23 ఎల్కతుర్తి మండలం

హనుమకొండ జిల్లా పరిధిలోని మడికొండ గ్రామంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ సేవా మనసును, సమాజ పట్ల ఉన్న నిబద్ధతను ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రధాన అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ



..పోలీస్ అమరవీరులు దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావులు. త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత రక్తదానం ద్వారామనంకూడా సమాజానికిఉపయోగపడవచ్చు అని పేర్కొన్నారు.ఈ రక్తదాన శిబిరంలో ఎల్కతుర్తి మండలం నుండి 48 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తాన్ని దానం చేశారు. యువతలో సేవా భావాన్ని పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు చాలా ప్రభావవంతంగా ఉంటాయని అధికారులు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి యువకుడిని శిబిర నిర్వాహకులు అభినందించి ధృవపత్రాలు అందజేశారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, ఇది అత్యంత విలువైన మానవతా సేవ అని వారు పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహణలో పోలీసు సిబ్బంది, స్థానిక సంస్థలు ఎల్కతుర్తి మండల యువత సక్రియంగా పాల్గొనడం విశేషం. అంతిమంగా, పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తి సమాజంలో చిరస్థాయిగా నిలిచేలా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అధికారులు పిలుపునిచ్చారు.

## అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్

జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా (అక్టోబర్ -23)



జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకోవాలి

● ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ , లబ్ధిదారుల పత్రాల పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు అందరు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండలం సాలైగూడ(74), రాం గూడ (56), ధర్మాజీపేట (31), కొలాం గూడాలను (36), పర్యటించారు. ఆయా గ్రామాల్లో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించి పెద్దలకు ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 3,75,000 కేంద్ర ప్రభుత్వం లక్ష 25వేలు రూపాయలు నిధులు మాత్రమే మంజూరు చేసిందని మొత్తం మన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించిన వారికి దశలవారీగా నిధులు మీ ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. పనులు నిర్మాణాలు నాణ్యవంతంగా సకాలంలో పూర్తి చేసుకోవాలని కోరారు. నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో మీకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో ,జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కాదు మనీ సేవ

● మీసేవ ముసుగులో సేవలకు అధిక డబ్బుల వసూలు

జన సముద్రం న్యూస్ : అక్టోబర్ 23 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ శాఖల్లో అవినీతి తగ్గించడానికి ప్రజలకు నాణ్యమైన పారదర్శకత సేవలను అందించడానికి డిజిటల్ సేవలను పెంపొందించడానికి మీ సేవలను ఏర్పాటు చేశారు. ఈ మీ సేవలో 100 పైగా సర్వీసులు ఉంటాయి. ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్లకు దరఖాస్తుల అప్లికేషన్లు , భూభారతి అప్లికేషన్లు , భూముల రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్లు ప్రభుత్వం ఏ పథకాలను అయినా మీ సేవ ద్వారానే దరఖాస్తు ప్రక్రియ అనేది జరుగుతుంది. కానీ మీసేవ నిర్వాహకులు అధిక ధనార్జన ధ్యేయంగా అమాయక ప్రజల నుండి అధిక సర్వీస్ చార్జీలను వసూలు చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. అలాగే అలాంటి మీసేవ నిర్వాహకులపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. అయినా కూడా అధిక సర్వీసు చార్జీలు వసూలు అనేది తగ్గడం లేదు. అధిక డబ్బులు సంపాదించడం కోసమే ఏర్పాటు చేసిన మీసేవ పెద్దపల్లి జిల్లాలో వెలుగులోకి వచ్చింది.




### ఒక్కొక్క సర్వీసుకు ఒక్కో రేటు?

పెద్దపల్లి జిల్లాలోని ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో గల మీ సేవ సెంటర్ నిర్వాహకుడు ఆసిఫ్ అనే వ్యక్తి తన మీసేవ సుల్తానాబాద్ , ఓదెల మండలాల మధ్య ఉన్న గ్రామం కావడంతో 2 మండలాల లోని గ్రామాల నుండి వచ్చే ప్రజలకు మీసేవ సేవలకై అధికంగా సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం జారీ చేసే వివిధ రకాల సర్టిఫికెట్లకు , పథకాలకు దరఖాస్తు చేసే క్రమంలో మీసేవ సేవలకు ఉండే రుసుము , చార్జీలు కంటే ఎక్కువ గా డబ్బులు వసూలు చేస్తున్నాడని కొలనూరు గ్రామ ప్రజల నుండి చుట్టు పక్కల గ్రామాల నుండి ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఈ మీసేవపై ఫిర్యాదులు కూడా చేశారు. కొన్ని రోజులు మీసేవను కూడా నిలిపి వేశారు. మళ్లీ ఆ తర్వాత మీ సేవను కొనసాగించగా అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. యధావిధిగా అమాయక ప్రజల మాటలను ఆసరాగా చేసుకుని పైసలిస్తేనే పని జరుగుతుంది అంటూ ముందుకు వెళ్తున్నాడు.

### సర్టిఫికెట్లపై భూ సమస్యలపై అవగాహన లేకపోతే గోవిందా

గ్రామీణ ప్రజలకు నిరక్షరాస్యులు కావడంతో వాళ్లకు సర్టిఫికెట్లపై భూ సమస్యలపై పథకాలపై దరఖాస్తు ప్రక్రియపై అవగాహన లేకపోవడంతో ఒక్కో సర్టిఫికెట్ దరఖాస్తుకు ఒక్కో రేటు చెబుతూ అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఓదెల మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో , సుల్తానాబాద్ మండలం ప్రభుత్వ కార్యాలయంలో ఇతనే రికమెండు , పైరవీలు , మీ సేవ నిర్వాహకుడిగా అన్ని దరఖాస్తులు అప్లికేషన్ చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీ సేవ సెంటర్ ను దుర్వినియోగం చేస్తున్నాడని ఈ మీసేవ నిర్వాహకుడు ఆసిఫ్ పై చీటింగ్ కేసు నమోదు చేయాలని మోసానికి గురైన ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్సీ డాక్టర్అద్దంకి దయాకర్ గారిని కలిసిన దళిత క్రైస్తవ సమితి

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 24



సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవికుమార్ దళిత జాతి ముద్దు బిడ్డ మన ప్రియతమ నాయకులు గౌరవ ఎం ఎల్ సి డాక్టర్ అదంకి దయాకర్ గారిని తమ నివాసం లో కలసిన దళిత క్రైస్తవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ కె జె ఉదయ్ బాబు గారు మరియు హూజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కె సతీష్ గారు నియోజకవర్గ చైర్మన్ టి కృపాదానం గారు నియోజకవర్గ సెక్రటరీ యన్ యేహన్ గారు ఈ సందర్భంగా దళిత క్రైస్తవు లకు ఎస్సీ హెూదా సాదించ టానికి తమ వంతు కృషి చేస్తానని అదంకి దయాకర్ గారు హామీ ఇచ్చారు క్రైస్తవ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తిసుకేల్లి పరిస్కరించ వలసింది గా వారిని కోరడం జరిగింది

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో చొప్పదండి పట్టణంలోని నాలుగు కూడళ్ల సుందరీకరణ, మున్సిపల్ పార్కు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గారికి చొప్పదండి పట్టణ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భుంరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, నాయకులు వొల్లల కృషహరి మునిగల చందు, మునీగాల సుధాకర్, ముద్దసాని రంగన్న, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, తొడేటి డేవిడ్, మావురపు రాములు, కట్టెకోల లక్ష్మణ్, గుంటి స్వరూప, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత, కళ్లెం రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ పెరుమాండ్ల రవీందర్,ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మారం శ్రీనివాస్, గడమళ్ళ గంగారం, కుకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, కొట్టే చంద్రయ్య, కొలపురి శ్రీకాంత్, నల్లాల అఖిల్ బోడిగే తిరుపతి, నూనె శేఖర్, బుస భీమయ్య, సోమిడి శ్రీనివాస్, ఆకుల సురేష్, దొంతి శ్రీధర్ రావు, పాలూరి ప్రసాద్, కల్లెపెల్లి అజయ్, తొడేటి విద్యాసాగర్, అజయ్, నాగరాజు, రజాక్, జహంగీర్, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ గౌడ్ చికిత్స కోసం మాట ఇచ్చిన ప్రకారం లక్ష రూపాయలు అందజేసిన మైనంపల్లిబి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23




23-10-2025, గురువారం రోజున మౌలాలి డివిజన్ మారుతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి, వెంకటేశ్వర స్వామి టెంపుల్ మాజీ సెక్రటరీ మోహన్ గౌడ్ అస్వస్థత గురై ఏఎస్ రావు నగర్ లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మైనంపల్లి హనుమంతరావు గతవారం కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసాగా లక్ష రూపాయలు అందిస్తానని చెప్పి ఈరోజు ఆ లక్ష రూపాయలను ఇక్కడ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఇంచార్జ్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బి బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శ్రీను, డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న, నర్సింగ్ రావు, మంద భాస్కర్, చందు, అజయ్, పాండురంగ చారి,భీమ్ రాజ్, కృష్ణ, ఎల్లం, కుమార్, చారి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇసుకే బంగార మాయెరా భద్రాద్రి రామా అని ఆవేదన చెందుతున్న ప్రజలు

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 23 బీరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

భద్రాచలం సమీపంలో ఉన్నఅల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో ఇసుక రవాణా అడ్డు అదుపు లేకుండా సాగిపోతోంది. ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతాలు కావడంతో ఒక ప్రక్క ఎటపాక మరొకపక్క గుండాల సమీప ప్రాంతాల నుండి అనధికారికంగా డంప్ చేసిన ఇసుక పాయింట్స్ వద్దనుండి టిప్పర్లతో, ట్రాక్టర్లతో రాత్రిపూట ఇసుకను తెలంగాణలోనిఅనేక ప్రాంతాలకు యదేచ్ఛగా డంప్ చేస్తున్నారు. ట్రక్కు ఇసుక 5000 రూపాయలకు పైగానే వసూలు చేస్తున్నట్లుగా తెలియ వస్తోంది. టిప్పర్ అనగా లారీ ఇసుక 25 వేల రూపాయలకుపై గానే ధర పలుకుతోంది. ఇలా డంప్ చేసిన ఇసుక రాజధాని హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో అయితే ఈ ప్రాంతంలోని బంగారం లాంటి లారీఇసుక కు సుమారు లక్ష రూపాయల దాకా మధ్య దళారీలు వసూలు చేస్తున్నట్లుగా




సమాచారం తెలుస్తోంది. పేదలకు ఆధార్ కార్డు చూపిస్తే కానీ లభించని ఇసుక మధ్య దళారీల ప్ర మేయంతో వందల సంఖ్యలో లారీల ద్వారా ఇసుక రవాణా పెద్ద ఎత్తున జరుగుతున్న సంగతి బహిరంగ రహస్యమే, ప్రతినిత్యం అధిక సంఖ్యలో భారీ లోడ్ తో ఇసుక రవాణా జరగటం వల్ల రోడ్లు కూడా పూర్తిగా దెబ్బతింటున్న కారణంగా ఆ ప్రాంత ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ధర్మాలు కూడా చేస్తున్నారు. ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఇసుక రవాణా విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టి పెద్ద ఎత్తున జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట (బ్రేకులు) వేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రతినిత్యం ధర పెరుగుతున్న బంగారం లా ఇసుక ధర పెరుగుతుండడంతో ఇసుకే బంగారమాయెరా అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

## భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

● బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు

మెట్ పల్లి, అక్టోబర్ 23 : జన సముద్రం న్యూస్



హైదరాబాద్ శివారు పోచారం పరిధిలో గోవులను చట్టానికి విరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీం అనే వ్యక్తిని అడ్డుకున్న భజరంగ్ దల్ కార్యకర్తలు సోనూ సింగ్ మరియు ప్రశాంత్ సింగ్ పై ఏంఐఏం గుండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, గోవులను కాపుడుతున్న భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరపడం ఇది దుర్మార్గమైన చర్య అని...హిందువుపై కాల్పులు జరిపిన ఏంఐఏం గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు అన్నారు.

## బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్

# అందాల ఆరబోత



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

# గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు



టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లాప్ అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆపర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## దశదినకర్మలో పాల్గొన్న బండారి శ్రీనివాస్ గౌడ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.23) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీలో మాజీ కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు మాతృమూర్తి కీర్తిశేషులు బేతాళ సరోజిని దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు మారం లక్ష్మారెడ్డి,సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,ఘట్కేసర్ ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్ రెడ్డి సంఘం అధ్యక్షులు చందుపట్ల వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్,మాజీ కౌన్సిలర్ షేక్ జహంగీర్,కూతాడి రవీందర్,మందాడి శ్రీనివాస్ రెడ్డి,బచ్చు నగేష్ గుప్తా,బొంత సుధాకర్,ఎండి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాశీకన్నా భర్త ఏడాదికి ఎంత సంపాదిస్తున్నాడో ఎలుసా..?

తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.





# రెడ్‌కలర్ డ్రెస్‌లో మెరిసిన శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%ఽ% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కి డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



# దీపావళి వేడుకల్లోనూ సమంత ఆ వ్యక్తి పక్కనే...

అయితే స్టార్ హీరోయిన్ సమంత పంచుకున్న ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. దర్శకుడు రాజ్ తో కలిసి సమంత దీపావళి పండగను జరుపుకున్నారు. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల పై అభిమానులు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. గత కొన్నాళ్లుగా సమంత రాజ్ రిలేషన్ లో ఉన్నారంటూ వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. సమంత ఇటీవలే నిర్మాతగా మారింది. రీసెంట్ గానే శుభం అనే సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. తెలుగు ఇండస్ట్రీలో ఒకానొక సమయంలో ఏలింది సమంత.. ఏ స్టార్ హీరో సినిమా చూసినా హీరోయిన్ గా సమంతానే ఉండేది. అయితే గతకొంతకాలంగా సమంత సినిమాలు చేయడం లేదు. మొన్నటివరకు మాయోసైటిస్ తో బాధపడిన సమంత ఇప్పుడు తిరిగి సినిమాల్లో రాణిస్తుంది. ఇదిలా ఉంటే ఈ మధ్య సమంత మరోసారి రిలేషన్ లో ఉంది అంటూ రకరకాల వార్తలు వస్తున్నాయి. త్వరలో సమంత పెళ్లి చేసుకోబోతుందంటూ వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత డేటింగ్ చేస్తుందని కొద్దిరోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో రాజ్ నిడిమోరు పాపులర్ అయ్యారు. ఈ మధ్యకాలంలో సమంత, రాజ్ నిడిమోరు కలిసున్న ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఇప్పుడు దీవాళీ సెలబ్రేషన్ ఫోటోలు వైరల్ అవ్వడంతో సామ్, రాజ్ రిలేషన్ పై అభిమానుల అనుమానాలకు మరింత బలం చేకూరింది.

## అక్రమంగా రేషన్ బియ్యం రవాణా 20 క్వింటాళ్లు స్వాధీనం



**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 23 నల్గొండ జిల్లా.దేవరకొండ**

దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామ శివారు లో వి.నారాయణ రెడ్డి ఎస్సై , ఎం.శివ పిసి–5114, రాజకుమార్. పిసీ –5139 పెట్రోల్లింగ్ నిర్వహిస్తుండగా నసర్లపల్లి గ్రామం, చింతపల్లి మండలం నుండి దేవరకొండ వైపు వెళ్తున్నా వాహనం టాటా –ఎస్ నెం టి ఎస్ 31 టి 0193 ను ఆపి తనికి చేయగా ఆ వాహనం లో ప్రజాపంపిణీ బియ్యం 50 బస్తాలు ఒక్కొక్క బస్తా దాదాపు 40కేజి లు మొత్తం గా 20 క్వింటాలు ఉన్నాయి. యజమాని వివరాలు ఆరా తీయగా షైక్ మురియాభీ భర్త జానీమియా వయస్సు: 45సం. నసర్లపల్లి గ్రామం, చింతపల్లి మండలం. అనే మహిళా అక్రమంగా తక్కువ రేటుకు గ్రామ ప్రజల వద్ద కొని ఎక్కువ దరలకు అమ్మడానికి నాగర్ కర్నూల్ జిల్లా, వంగూర్ మండలం, తిమ్మాయిపల్లి గ్రామం తరలించి అక్కడ నాయిని సంపతయ్య.తండ్రి. పెద్ద బాలయ్య కు అమ్ముతున్నట్లు తెలుసుకొని దేవరకొండ పోలీసు స్టేషన్ లో కేస్ నమోదు చేసి దృరప్తు చేస్తున్నట్లు దేవరకొండ ఇన్స్పెక్టర్ పి.వెంకట్ రెడ్డి గారు తెలిపిన్నారు.

# దేవరకొండ అభివృద్దే ప్రధాన లక్ష్యం

- **దేవరకొండ లో రోడ్లకు 470 కోట్లు మంజూరు**
- **ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్**

**జన జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23.నల్గొండ జిల్లా. దేవరకొండ**

దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. దేవరకొండలో ఆయన నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గం పరిధిలో రోడ్ల నిర్మాణానికి 470 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. పంచాయతీల శాఖ, ఆర్ అండ్ బి, గిరిజన శాఖ, హమ్ నిధుల నుండి నియోజకవర్గ పరిధిలో బీటీ రోడ్లు, కాజ్ వేల నిర్మాణానికి గాను 470 కోట్ల నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండమల్లేపల్లిలో ఆర్టీవో కార్యాలయం మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర కుమార్ వ్యక్తిగత విమర్శలకు రాజకీయ సవాల్ విసిరిన ఎమ్మెల్యే బాలు నాయక్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసిన రాజకీయ ప్రత్యర్థి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ వ్యక్తిగత ఆరోపణలు పునరావృతం అయితే మీ చిట్టా విప్పుతానని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో రవీంద్ర కుమార్ స్వగ్రామం రత్య తండా తో పాటు ఇటీవల కొంతమందిని



కాంగ్రెస్ కార్యకర్తలను బిఆర్ఎస్ లో చేర్చుకున్న పెద్ద ఆడిచర్లపల్లి మండలం ధర్మరేఖ్యతండాలలో నువ్వు గాని, నీ మనుషులను గాని నిలబెట్టి గెలవాలని, మీరు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని, రాబోయే ఎన్నికలలో మా సత్తా ఏంటో చూపిస్తామని రవీంద్ర కుమార్ కు ఎమ్మెల్యే బాలునాయక్ రాజకీయ సవాల్ విసిరారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# సిపిఐ చింతల పూరి నాగమ్మకు ఘన సత్కారం..!!

**- మహిళలందరికీ ఆదర్శంగా చింతలపూరి నాగమ్మ ను ఓబులవారిపల్లి మండల ఎమ్మార్వో యామిని రెడ్డి మరియు ఆర్ టి ఐ యూట్యూబ్ ఛానెల్ వ నవీన్... నాగమ్మ సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి**
**అక్టోబర్ 23 జనసముద్రం న్యూస్**

అన్నమయ్యజిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం మండల ఎండిఓ కార్యాలయంలో భరత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ ను సన్మానించడం జరిగినది...

ఈ సందర్భంగా ఓబులవారిపల్లి ఎమ్మార్వో యామిని రెడ్డి , మరియు ఆర్టిఐ యూట్యూబ్ ఛానల్ వారు మహిళలను ఉద్దేశించి చాలా అద్భుతంగా ప్రశంసించారు. చింతలపూరి నాగమ్మ మాట్లాడుతూ ఓబుళవారి పల్లి మండల పరిధిలో భూ సమస్యలు, భూ కబ్జాలు రోజు, రోజుకి ఎక్కువ అవుతున్నాయి అని. సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ.. ప్రజలందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం ఉద్రతం చేస్తామని హేచ్చరించారు.!! మహిళలు ఎందులోనూ తక్కువ కాదని,ప్రతి ఒక్కరు ప్రశ్నించే విధంగాఉంటే సమస్యలు పోతాయని సూశించారు... ప్రజలతో మమేకమై ప్రజల పక్షాన ప్రజా గొంతుకుగా ప్రభుత్వాలను, అధికారులను ప్రశ్నించేస్తానని.

ఓబులవారిపల్లి మండల పరిధిలో మహిళలకు గాని. నిరుపేదెనటువంటి దళితులపై గాని ఎక్కడ ఏ సమస్య వచ్చినా భారత కమ్యూనిస్టు పార్టీ "సిపిఐ" గా మేము అక్కడే ఉండి ప్రతి సమస్యను పరిష్కారం దశగా సంబంధించినటువంటి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కారం చేస్తామని.. రాబోయే రోజుల్లో ఇంకా భూ బకాసురులు చేసిన కబ్జాకు గురైన భూములు గురించి. రాజకీయ నాయకులు భూ దందాల గురించి. ప్రజలు పక్షాన నిలబడి ఉద్యమాలు ఉధృతం చేసి ప్రజలకు న్యాయంజరిగేంతవరకుపోరాడుతామని తెలియజేసు కుంటున్నాము, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు



వ్యవసాయ కార్మిక సంఘం
బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు పందు గోల మణి. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య. రైల్వే కోడూరు కార్యవర్గ సభ్యులు గానిగి పెంట ఆదినారాయణ. సిపిఐ నాయకులు ఈరి లక్ష్మీనారాయణ. కటారిగోపాల్. చిట్వేలి దుర్గ. రోజమ్మ మహిళలు పాల్గొన్నారు..

# గిరిజన సలహా మండలి(టిఎసి)ని సమావేశ పర్చాలి:ఆదివాసీ పార్టీ,ఆదివాసీ జెఏసి

**జనసముద్రంన్యూస్,అక్టోబర్,తేది23**

అల్లూరిజిల్లాపాడేరుగిరిజనసలహా మండలి(టిఎసి)ని సమావేశ పరిచి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాలచట్టం చేయాలని,గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ ని బదిలీ చేయాలని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు ప్రభుత్వానికి డిమాండ్ చేసారు.ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో విధి విధానాలు అమలు చేసేందుకు గిరిజన సలహా మండలి ద్వారా తీర్మానాలను చేసి అమలు చేయాల్సి ఉండగా, కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి డిమాండ్ తో గిరిజన సలహా మండలి ఏర్పాటు చేసారు,గిరిజన సలహా మండలి ఏర్పడి అర్ధ సంవత్సరం అవుతున్న గిరిజన సలహా మండలి సమావేశ పర్చలేదు.గిరిజన సలహా మండలి ఛైర్మన్ గా మంత్రి గుమ్మడి సంధ్యరాణి,కన్వీనర్ గా గిరిజన సంక్షేమ శాఖ



ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ సభ్యులుగా ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చోళ్ళ బుజ్జిరెడ్డి,ఎమ్మెల్యేలు మరి కొందరు నాయకులు ఉన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గా ఉన్న ఎంఎం నాయక్ ఆదివాసీ పట్ల వివక్షత చూపుతూ గిరిజన సలహా మండలి సమావేశం ఏర్పాటు చేయడం లేదని,ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించిన షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం డ్రాఫ్ట్ ని అడ్డుకొంటున్నారని,గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎంఎం నాయక్ స్థానంలో మరో సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించి వెంటనే గిరిజన సలహా మండలిని సమావేశ పరిచి షెడ్యూల్డ్ ప్రాంతఉద్యోగ నియామకాలచట్టం చేయాలని,చట్టం చేయకుండా మరో డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినట్లు అయితే మెగా డిఎస్సీ లాగానే ఆదివాసీలు దగా పడాల్సి వస్తోందని,గిరిజన సలహా మండలి సమావేశ పర్చాలని, షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని,ప్రిన్సిపల్ సెక్రటరీ గా ఉన్న ఎంఎం నాయక్ ని బదిలీ చేయాలని ప్రతి ఆదివాసీడిమాండ్చేయాలనిఆయన పిలుపునిచ్చారు.

# బ్రహ్మ లింగయ్య చెరువులో బోటింగ్ పాయింట్ : యార్లగడ్డ జోరువానలో యార్లగడ్డ పర్యటన



**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్**
**సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 23**

బ్రహ్మ లింగయ్య చెరువులో బోటింగ్ పాయింట్ ఏర్పాటుచేసేందుకుగలఅవకాశాలనుపరిశీలిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో గురువారం ఉదయం జోరు వానను సైతం లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో యార్లగడ్డ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 45 లక్షల ఖర్చుతో నిర్మించిన రెండు సిసి రోడ్లను యార్లగడ్డ ప్రారంభించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో తొలిసారిగా గొల్లపల్లి గ్రామంలో రూ.2.40 కోట్ల ఖర్చుతో చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి, రూ.24 లక్షల ఖర్చుతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి యార్లగడ్డ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ బ్రహ్మ లింగయ్య చెరువును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

ఇందులో భాగంగా ఇక్కడ బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వాన్ని పంపించగా, సానుకులంగా స్పందించిన ప్రభుత్వం ఫీజిబిలిటీసర్వే జరుపుతున్నట్లు చెప్పారు. గన్నవరాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు గల అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నట్లు యార్లగడ్డ పేర్కొన్నారు.

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. వివాదాల కతీతంగా ప్రజల ఆమోదంతో పలుచోట్ల రోడ్ల విస్తరణ చేపడుతున్నామని వివరించారు. గన్నవరం నియోజకవర్గంలో కొండలు, గుట్టలు, చెరువుల్లో మట్టి దోచుకుంటూ గత 8 ఏళ్లుగా అక్రమాలకు పాల్పడిన వారిని వదిలే ప్రశ్న లేదని హెచ్చరించారు. ప్రభుత్వభూముల అక్రమణాలను సహించేది లేదని ఆక్రమణలను తొలగించి వాటిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. కోట్లు కూడ పెట్టుకోవడానికి తాను రాజకీయాల్లోకి రాలేదని ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానని తెల్చి చెప్పారు.కూటమినాయకులు,కార్యకర్తలు,ప్రజలందరి సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెడతానన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సందర్భంగా రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామంటూ ఇరువురు మహిళలు యార్లగడ్డ కు మొరపెట్టుకోగా వెంటనే స్పందించిన ఆయన రూ. 5లక్షల ఖర్చుతో సిసి రోడ్లు నిర్మించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, టిడిపి నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబురావు, యనమదల సతీష్, జనసేన మండల అధ్యక్షులు చిమటా రవి వర్మ, గ్రామ సర్పంచ్ గణపవరపు శాంతి, ఎంపీడీవో స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం నాయకులు ట్రాక్టర్ల ర్యాలీతో యార్లగడ్డకు స్వాగతం పలికారు.

# భారీ వర్షాలకు నీట మునిగిన గోదాం అంచు ప్రాంతాలు

## - జేసీబీతో కచ్చా డ్రైనేజ్,నీటి మళ్లింపు కార్యక్రమం

**గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్**
**సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 23**

గత రెండు రోజులుగా గన్నవరం ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్థానిక గోదాం అంచుల వరకు నీరు నిలిచి,తీవ్ర ఇబ్బందులు సృష్టించింది.ఈ నీటిని తొలగించి, పరిస్థితిని చక్కదిద్దేందుకు మార్కెట్ యార్డ్ అధికారులు,డైరెక్టర్లు వెంటనే చర్యలు చేపట్టారు.

వర్షపు నీరు నిలిచిన ప్రాంతాల్లో జేసీబీ యంత్రాన్ని ఉపయోగించి కచ్చా డ్రైనేజ్ నీటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కచ్చా డ్రైనేజ్ ద్వారా నిలిచిపోయిన నీటిని సురక్షిత ప్రాంతాలకు మళ్లించే ప్రక్రియను అధికారులు పర్యవేక్షించారు.

ఈ అత్యవసర కార్యక్రమంలో గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ గూడవల్లి నరసింహారావు (నరసయ్య) స్వయంగా పాల్గొన్నారు.వర్షంలోనే గొడుగుల కింద



నిలబడి,నీటి మళ్లింపు పనులను పర్యవేక్షిస్తూ, అధికారులకు తగిన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా,చైర్మన్ నరసింహారావు తో పాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మరియు అధికారులు కూడా పనుల్లో చురుకుగా పాల్గొన్నారు. వారి సమిష్టి కృషితో,గోదాం అంచుల వద్ద నిలిచి ఉన్న వర్షపు



నీరు విజయవంతంగా మళ్లించబడింది,తద్వారా ఆ ప్రాంతానికి ఉపశమనం లభించింది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార మార్గాలపై కూడా అధికారులు దృష్టి సారించినట్లు తెలిపారు.

# అశ్వరావుపేట 2 కే రన్ నిర్వహించినా పోలీస్ సిబ్బంది

**జనసముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :**



ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు అశ్వరావుపేటలో సిఐ.పి నాగరాజు రెడ్డి 2కె రన్ ను పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. యువతలో డ్రగ్స్ వ్యసనం పై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరుగులో సుమారు 150 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. సి ఐ నాగరాజు రెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలలో పడితే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. డ్రగ్స్ ఒక్కరినే కాదు కుటుంబాన్ని సమాజాన్ని కూడా దెబ్బతిస్తాయి. ఒకసారి ఆసక్తిగా మొదలుపెట్టి యువతని ముప్పు తెచ్చుకునే యువకులు అనేక మంది ఉన్నారు. అందుకే మాదక ద్రవ్యాలకు నో చెప్పండి అశ్వరావుపేట మండలం గంజాయి రహితంగా మార్చండి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు యాయతి రాజు, రామ్మూర్తి, అఖిల, దమ్మపేట ఎస్సై కిషోర్ రెడ్డి, మండలం నాయకులు, తుమ్మ రాంబాబు, జూపల్లి ప్రమోద్, నంద్రు రమేష్, మిండ హరిబాబు, దండ బత్తుల నరేష్, వేముల ప్రతాప్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ కి శుభాకాంక్షలు తెలిపిన కొమెర దుర్గారావు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 23**

పల్నాడుజిల్లా మాచర్లపట్టణ నూతన సిఐ గా గురువారం బాధ్యతలు చేపట్టిన వెంకట రమణ ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, పలువురు టిడిపి బూత్ ఇంఛార్జ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.

# మాచర్ల పట్టణ నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణ

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 23:**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ నూతన సిఐ గా వెంకటరమణ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో తనవంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని అన్నారు. అలాగే ఎలాంటి అల్లర్లకు తావులేకుండా మాచర్ల పట్టణం లో ప్రశాంతమైన వాతావరణం నెలకొనే విధంగా తన విధిని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.



# అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్.



**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 23)**

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.

**- ఇంచార్జి కలెక్టర్ గా సైతం.**
**- సెలవులో వెళ్లిన కలెక్టర్ ఎం హరిత..**

ముందుగాజిల్లాసమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈకార్యక్రమంలో ఏవో రామ్ రెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

**జనసముద్రం.( అక్టోబర్23)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో గురువారం సుమారు4 లక్షల 50వేల రూపాయలతో ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ఫార్మర్ ను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం సెస్ డైరక్టర్ కృష్ణ హరి కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా నారాయణపూర్ గ్రామంలోని బాలసంతుల కాలనీలో 18 ఇండ్లకు నిరంతర విద్యుత్తును అందించే విధంగా ఏర్పాటు చేశారు అదే మాదిరిగా మంచినీటి సరఫరా కు. ఇబ్బంది లేకుండా 24 గంటల విద్యుత్ సౌకర్యం కలిగే విధంగా పెద్దమ్మ ఒర్రె వద్ద మంచినీటి బోరుకు నిరంతర విద్యుత్ సరఫరా



ప్రక్రియను ఏర్పాటు చేశారు అంతేకాకుండా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ గ్రామంలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని అదనంగా గ్రామంలో మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నారు అలాగే గ్రామానికి మంచినీటి సరఫరా ఎప్పుడు అయ్యే విధంగా మానేరువాగులో మంచినీటి బావికి నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు శ్రీరామనవమి సందర్భంగా రథానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని. సెస్ ఎ ఇ పృథ్వి. డైరెక్టర్ వరుస కృష్ణ హరి లకు గ్రామపంచాయతీ తీర్మానాన్ని అందించారు ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్. హెల్పర్ సతీష్. జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ నాయకులు నిమ్మ నారాయణరెడ్డి మల్లారెడ్డి దొమ్మాటి దేవయ్య వంగల లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## జమ్మికుంట ఎంపీడీవో ను మర్యాద పూర్వకంగా కలిసిన రాజ్ కుమార్



జనసముద్రం న్యూస్ జమ్మికుంట అక్టోబర్ 23
హుజురాబాద్నియోజకవర్గంజమ్మికుంటఎంపీడీవోనుమర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాచపల్లి రాజ్ కుమార్..

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం లో నూతనంగా వచ్చిన ఎంపీడీవో ని మర్యాదపూర్వకంగా కలిసి రెండో విడత దళిత బంధు సమస్యలను, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడత దళిత బందు వచ్చేలాగా చూడాలని తెలియజేయడం జరిగింది.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు



జనసముద్రం న్యూస్,కరీంనగర్ అక్టోబర్ 23
కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.
ఈ సందర్భంగా సత్తు మల్లేష్ శాలువా కప్పి రాజేందర్ రావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రాజేందర్ రావు చర్చించారు.

## వర్షానికి కూలిన ఇల్లు
## గాయాల పాలైన కోడె రాంబాబు ..తల్లి పాపమ్మ



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, అక్టోబర్ 24,
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాయిగూడెం గ్రామంలో ఇటీవలే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పూర్తిగా నాని పోయి దెబ్బతిన్న ఇల్లు ఒక్కసారిగా కూలిపోవడం తో మండలం లోని కన్నయగూడెం గ్రామానికి చెందిన కోడె రాంబాబు తల్లి పాపమ్మ ఇంటిలో ఉండగా గురువారం తెల్లవారుజామున ఒక్కసారిగా ఇల్లు కూలిపోవడంతో రాంబాబుకు దెబ్బలుత గలగా తల్లి సురక్షతంగా బయటికి రావడం తో గ్రామస్తులు ఊపిరి పీలుచుకున్నారు నిలువ నీడలేక నిరాశ్రయులైన రాంబాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారుకోరుతున్నారు రెక్కడితేకాని డొక్కాడని వీరికి దాతలు సహకారం అందించాలని వారుకోరుతున్నారు.

## జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఏకత్వా విద్యార్థిని ప్రత్యుష ఎంపిక



వీరులపాడు, అక్టోబర్ 23( జనసముద్రం న్యూస్ )
మణిపూర్ రాష్ట్రంలోని ఇంపాల్ నగరంలో గల ఖుమన్ లాంపాక ఇండోర్ స్టేడియంలో నవంబర్ 3వ తేది నుండి 8వ తేది వరకు జరగబోయే జాతీయ సబ్ జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ పోటీలకు వీరులపాడు మండలం, పొన్నవరం లోని ఏకత్వ పాఠశాల విద్యార్థిని వేమిరెడ్డి ప్రత్యూష ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ అమరనేని మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ అక్టోబర్ 18, 19వ తేదీలలో కాకినాడలోని లక్ష అంతర్జాతీయ పాఠశాల ఇండోర్ హాల్ నందు నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఫెన్సింగ్ పోటీలలో ఇప్పి వ్యక్తిగత బాలికల విభాగంలో కాంస్య పథకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా తిరిగి రావాలని మనోజ్ బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన క్రీడాకారుల అభినందన కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా వీరికి ఉత్తమ శిక్షణ ఇస్తూ విజేతలుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల వ్యాయామ విద్యా విభాగాధిపతి, ఫెన్సింగ్ శిక్షకులు విజయ్ కుమార్ గోగులమూడి ని ఎంతగానో అభినందించారు.

## ఆకస్మిక వరదల పట్ల అప్రమత్తంగా ఉండండి :యార్లగడ్డ



గన్నవరం,నియోజకవర్గం-ఇంచార్జ్ సురేష్(జనసముద్రం,న్యూస్):అక్టోబర్ 23
అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నందున ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో గన్నవరం నియోజకవర్గంలోని రెవెన్యూ, పోలీస్, ఫైర్, వ్యవసాయ శాఖ, డ్రైనేజీ అధికారుల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ఆదేశించారు. గురువారం నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని యార్లగడ్డ కోరారు. ఆకస్మిక వరదలు(ఫ్లాష్ ఫ్లెడ్స్ ) వచ్చే ప్రమాదం ఉందంటూ వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరికలు జారీ చేసిన దృష్ట్యా ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస శిబిరాలు ఏర్పాటు చేసి వారికి సురక్షిత తగునీరు, ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువులు, వాగులు కాలువలకు గండ్లు పడకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రభలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్త వహించాలని, డ్రైనేజీలు పూడిక తీసి వాననీరు సక్రమంగా పారుదల అయ్యేలా చూడాలని ఆదేశించారు. పంటనష్టం నివారణకు రైతులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని వ్యవసాయశాఖ అధికారులను కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ విధమైన ఇబ్బంది ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని యార్లగడ్డ సూచించారు.

## యార్లగడ్డ వెంకట్రావుతో జర్నలిస్ట్ ఆప్యాయ పలకరింపు



గన్నవరం, అక్టోబర్ 23 ( జనసముద్రం న్యూస్):
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకుడు యార్లగడ్డ వెంకట్రావు గన్నవరం నియోజకవర్గంలోని పెద్ద అవుటపల్లి లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తన మాజీ డ్రైవర్ అయిన సురేష్‌ను ఆత్మీయంగా కలిశారు. సురేష్ మాట్లాడుతూ, తాను ప్రస్తుతం వృత్తిరీత్యా జర్నలిస్టుగా మారాడని, అలాగే 'జనసముద్రం న్యూస్'లో గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని యార్లగడ్డకు తెలియజేశారు.
?పాత అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, యార్లగడ్డ, సురేష్ భుజంపై చేయి వేసి, ఆయన కొత్త జీవితానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఒక మాజీ డ్రైవర్, నేడు జర్నలిస్టుగా, ప్రజా బాధ్యతలు నిర్వహిస్తుండటం పట్ల యార్లగడ్డ సంతోషం వ్యక్తం చేశారు. ఈ దృశ్యం పార్టీ శ్రేణుల్లో, నియోజకవర్గ ప్రజల్లో సానుకూల చర్చకు దారితీసింది.

## ప్రైవేట్ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ బిల్లులను 2700 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

- గత పది రోజుల నుండి నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ ఆపరేషన్లను పునరుద్ధరించాలి
- ఆరోగ్యశ్రీ కార్డులపై పేదలకు వైద్యాన్ని తక్షణమే అందించాలి
- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్

జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, అక్టోబర్ 23:
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆరోగ్యశ్రీ ఉన్న హాస్పటల్ బిల్లులు విడుదల చేయక పోవడం వల్ల గత పది రోజులుగా ఆరోగ్య సేవలను నిలిపివేయడం జరిగిందని,దీనిపైనవెంటనేఆరోగ్యశాఖమంత్రివర్యుల ం చొరవ తీసుకొని రావలసినటువంటి బాకాయలను వెంటనే విడుదల చేయాలని ఆపరేషన్స్ సేవలను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ఆపరేషన్ నిలుపుదల చేయడం వల్ల పేద ప్రజలుఇబ్బందులు పడుతున్నారని దీని మీద చొరవ తీసుకొని నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
లేని పక్షాన సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు.



## ఫుడ్ ఇన్స్పెక్టర్తో సమావేశమైన, ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ప్రతినిధులు...!!





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి
అక్టోబర్ 23. జనసముద్రం న్యూస్
ఉమ్మడి కడప జిల్లా కడప టౌన్ నందు ద్వారకానగర్ లోని ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆఫీస్ నందు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ డా!హరిత తో ది, ఎన్. సి. ఆర్. సి. నాయకులు రాష్ట్ర చైర్మన్ (అడ్మిన్ ) ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చాలా ప్రోబ్లమ్స్ ఉన్నమాట నిజమే కానీ, ప్రాబ్లెమ్ ఏవైనా అందరం కలసి సరిచేద్దాం.
ముఖ్యంగా సర్టిఫికెట్స్ లేని వాటర్ ప్లాంట్స్, అలాగే హొటల్స్ లో కూడా మీరు చెప్పినవిదంగా ప్రాబ్లెమ్ ఉన్నాయని వాటిని కూడా సరిచేద్దామని, డ్రైనేజ్ వల్ల చాలామందికి విషజ్వరాలు వస్తున్నాయని వ్యక్త పదార్థాలు కాలువలో వేయకుండా, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోదించేలా ప్రజలలో అవగాహనా కల్పించాలని తెలియజేశారు. ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర చైర్మన్(అడ్మిన్) మద్దెల. సురేష్ బాబు మాట్లాడుతూ,ప్రజలలో, స్టూడెంట్స్ లలో చైతన్యం తేవడానికి అవర్నెస్ ప్రోగ్రాం పెట్టబోతున్నామని, చాలా షాపోప్స్ వెయిట్ తేడా వస్తుందని దానిపై కూడా లీగల్ మెట్రోలజీ అసిస్టెంట్ డైరెక్టర్ తో కలసి నిఘా పెట్టడం జరుగుతుందని,అపరిశుభ్రంగా వున్న హొటల్స్, సర్టిఫికెట్స్ లేకుండా PH వ్యాల్యూ తెలియకుండా, TDS,అంటే తెలియకుండా వాటర్ బాటల్స్ తయారు చేస్తున్నారని తెలియజేశారు.
ఈ కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ చైర్మన్ కిషోర్, జనరల్ సెక్రటరీ బద్వేల్ సురేష్ బాబు, వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, కోట. సుబ్బారావు, ఉమామహేశ్వర్ రావ్, డిప్యూటీ చైర్మన్ నౌషాద్ బాషా, మీడియా సెక్రటరీ రాధాకృష్ణ, సుబ్బారాయుడు,చలపతి, రమేష్ నాయక్, అన్నమయ్య జిల్లా చైర్మన్ మునీర్,ఈశ్వర్, రాకేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు...

## మండల కేంద్రం,రాజేంద్రపాలెం గ్రామ సచివాలయాన్ని సందర్శించినా
## పెసా మాజీ మండల ఉపాధ్యక్షులు.కాకర స్వామినాయుడు.



- సచివాలయ సిబ్బందిని నియమించాలని డిమాండ్.

కొయ్యూరుజనసముద్రం న్యూస్.అక్టోబర్, తేది 23:
అల్లూరి జిల్లా,కొయ్యూరు మండల కేంద్రం రాజేంద్రపాలెం గ్రామ సచివాలయం పరిధిలో 2000 జనాభా,5 గ్రామాలు కలిగిన ప్రధాన కేంద్రంలో 3,నెలలకు పైబడి డిజిటల్ అసిస్టెంట్ (డిఏ)వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ (డబ్ల్యూఇఏ)ఇతర డిపార్టెంట్, సిబ్బందిని తక్షణమే నియమించాలని, కొయ్యూరు మండల "పెసా"మాజీ ఉపాధ్యక్షులు కాకర స్వామినాయుడు అధికారులను కోరారు.
బదిలీల అనంతరం సచివాలయాన్ని కనీసం ఇంచార్జిలను కూడా నియమిం చలేదన్నారు.
దీనివలన రేషన్ కార్డు తప్పుల సవరణ,పిల్లల యాడింగ్,ఈకేవైసి,సదరం,లేట్ రిజిస్ట్రేషన్, వంటి అనేక ప్రభుత్వ సర్వీసులు కొరకు పంచాయతీ ప్రజలు సచివాలయానికి వచ్చి,నిరాశతో వెనుతిరగి వెళ్ళవలసి వస్తుందని ఆరోపించారు.
వేరే సచివాలయం నికి వెళితే,మేము ఇంచార్జిలము కాదని అంటున్నారని,ప్రజలు మాట పడవలసి వస్తుందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి, రాజేంద్రపాలెం సచివాలయానికి శాశ్వత డిజిటల్ అసిస్టెంట్ ని,మరియు వెల్ఫేర్ అసిస్టెంట్,ఇతర డిపార్టెంట్సిబ్బందిని నియమించాలని అధికారులను కోరారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 8వ రోజు అన్నదానం సందర్భంగా ద్వారంపూడి
## శ్రీనివాసరెడ్డి శ్రీమతి శాంతి శిరీషా దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,అక్టోబర్:23:
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.
8వరోజు అన్నదానం సందర్భంగా ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి శ్రీమతి శాంతి శిరీషా దంపతులు వారి అల్లుడు తేతలి దినేష్ రెడ్డి శ్రీమతి మమత ప్రియ దంపతులువారికుమార్తెలు 1.లాస్య,2.శ్రేష్ఠ మరియు వారి కుటుంబ సభ్యులు స్వాములు కి అన్నదానం జరిపించారు.
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 115 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు.
అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయఅభివృద్ధికిసహకరించాలిఅనిఆయన కోరారు.





## నిత్య అన్నదానం కు నిత్యవసర సరుకులు బియ్యం అందించండి
## జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం



రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం లో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమం ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం సహాయంతో ప్రతి వారంలో ఒకరోజు కొనసాగుతుంది అలాగే మిగిలిన వారంలకు అంటే వారంలో ఏడు రోజులకు ఒకరోజు మాత్రమే ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ బృందం సహకారం అందిస్తున్నారు అలాగే మిగిలిన ఏడు రోజులకు వారంలో ఒకరోజు ఎవరైనా దాతలు నమోదు చేసుకుని వారాంతపు అన్నదాతగా నమోదు చేసుకుని వారాంతపు అన్నదాతగా శిలాఫలకంపై లిఖించబడి ప్రతివారం వారి పేరున కొనసాగిస్తారు అలాగే ప్రతిరోజు జరుగుతున్న శాశ్వత నిత్య అన్నదానం కొరకు దాతలు నిత్యవసర సరుకులు అలాగే బియ్యం అలాగే పాలు పెరుగు అందించుటకు గొప్ప అవకాశం జీవనజ్యోతి ఆనంద నిలయం వారు కల్పిస్తున్నారు దాతలు ప్రత్యేకంగా గుర్తించి స్వయంగా సందర్శించి నిత్యవసర సరుకులు అందించు అవకాశం కలదని జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం ప్రత్యేక ప్రకటనలో తెలిపారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్, 9030068619,7382868619,9703105755, 8501005384,7893693901,9440883354.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

శుక్రవారం,అక్టోబర్ 24.2025

## కార్తీక వనమహోత్సవం- మదనపల్లి




కార్తీక వనమహోత్సవం సందర్భంగా మొక్కల నాటకం మరియు అవగాహన కార్యక్రమం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, మదనపల్లెలో అటవీ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, అటవీ శాఖ అధికారి కె. సుధాకర్, ఎఫ్‌బిఓ సి. శోభారాణి, ఏబిఓ జి. హరి శంకర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లా ఫాతిమాపురం గ్రామంలో త్రాగునీటి కుళాయిల్లో పురుగులు - గ్రామస్థుల ఆందోళన



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 23:**

ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ పరిధిలోని ఫాతిమాపురం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని త్రాగునీటి కుళాయిల్లో గత మూడు నెలలుగా పురుగులు (తల కప్పలు) వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామస్థుల సమాచారం ప్రకారం, ఈ సమస్యపై పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. త్రాగునీటిలో కలుషితత కారణంగా ప్రజలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, చిన్నారులు మరియు వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు తెలిపారు.

ప్రమాదకరమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి, శుభ్రపరచే చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఆర్మీ యుగంధర్ కు ఘనంగా నివాళులర్పించిన ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి








**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, అక్టోబర్ 23:**

ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ లాన్స్ నాయక్ యుగంధర్ విగ్రహానికి గురువారం ఒంటిమిట్ట ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి పూలమాలవేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం యుగంధర్ తల్లిదండ్రులను స్మారక దినోత్సవం సందర్భంగా సత్కరించారు

## డయల్ యువర్ డిఎం కి విశేష స్పందన : డిఎం బత్తుల వీరాస్వామి



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 23**

పల్నాడు జిల్లా మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి గురువారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమం కి విశేష స్పందన లభించిందన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి యొక్క సమస్యలు తెలిపారని, ఎక్కువ ప్రయాణీకులు మాచర్ల టు కర్నూలు బస్ ని తిరిగి పునరుద్ధరణ చేయాలని, ఉప్పలపాడు నుండి గురుప్రసాద్ అనే ప్రయాణికుడు మరసపెంట నైట్ హాల్ట్ బస్ పునరుద్ధరణ చేయాలని, యర్రబాలెం నుండి నారయ్య అనే ప్రయాణికుడు శిరిగిరిపాడు నుంచి దుర్గి వరకు కట్ జర్నీ బస్సు కావాలని, ఎస్.చంద్రయ్య అనే ప్రయాణికుడు కంచరగుంట గ్రామం నుంచి శిరిగిరిపాడు నుంచి నర్సరావుపేట వెళ్ళే బస్ లో సీటింగ్ సరిగ్గా లేదని అడగటం జరిగింది. వీటిని పరిశీలించి పరిష్కారిస్తానని డిఎం బత్తుల వీరాస్వామి చెప్పటం జరిగింది.

## టిడిపి నేత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్ ,అక్టోబర్ 23**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారక తిరుమల మండల తిరుమల పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వడ్లమూడి రామకృష్ణ కుమారుడు సురేష్ ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. గురువారం ఉదయం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి, తిరుమలంపాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు , రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము, వడ్లమూడి చిన్న నారాయణరావు , గ్రామ పార్టీ కార్యదర్శి గుంపుల లక్ష్మణరావు , నాదెళ్ల వెంకటేశ్వరరావు , దేవరపల్లి హేమంత్ తదితరులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిని నిస్సహాయ బాధితులకు ఓ వరం లాంటిది

**కుందుర్పి, అక్టోబర్ 23, జనసముద్రం న్యూస్**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధిని నీ సహాయ బాధితులకు ఓ వరం లాంటిదని, బాధితులకు చాలా చక్కగా ఈ పథకం దోహదపడుతుందని, కళ్యాణదుర్గం, శాసనసభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు బాబు అన్నారు.

గురువారం కళ్యాణదుర్గం పట్టణంలో ప్రజావేదికలో మన ఎమ్మెల్యే ,అమిలినేని, సురేంద్రబాబు వారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోని ఒకే నెలలోనే రెండు సార్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు వచ్చేటట్లు కృషి చేసినారు అని తెలిపారు. ఈ సీఎం సహాయ నిధి చెక్ లను బాధితులకు ఎమ్మెల్యే అమిలినేని, ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. అందులో భాగంగా కుందుర్పి మండలం అప్పిలేపల్లి గ్రామానికి చెందిన హనుమంతరాయుడు కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను ఎమ్మెల్యే చేతులమీదుగా అందుకోనున్నారు. ఈ అవకాశాన్ని బాధ్యతలు సద్విని చేసుకోవాలని ఆయన సూచించారు. బాధితులకు సీఎం రిలీఫ్ చెక్కులను ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని తమకు అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పార్కు అభివృద్ధి కి సంకల్పించిన ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 23**
**ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకతిరుమల లో 1కోటి 50 లక్షల అంచనాలతో ఆధ్యాత్మిక పార్కు అభివృద్ధికి సంకల్పించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుద్వారకతిరుమల ప్రముఖ పుణ్యక్షేత్రానికి అనేక ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని వారికి ఆధ్యాత్మికత తో స్వాగతం పలకాలని ఎమ్మెల్యే మద్దిపాటి అన్నారు.గురువారం ఉదయం లింగయ్య చెరువు ను ఆయన స్థానిక నాయకులు, అధికారులతో కలిసి జోరున కురుస్తున్న వర్షంలో తిరిగిపరిశీలించి,సంబంధితఇంజనీరింగ్అధికారుల ను అంచనాలు తయారు చెయ్యాలని,ఎమ్మార్వో సుబ్బారావు ను వెంటనే చెరువు సరిహద్దులు, నిర్ధారించి ఆక్రమణలు తొలగించాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశించారు. ద్వారకాతిరుమల ప్రధాన కూడలి,గుడి సెంటర్లో ఆక్రమణలు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, సర్పంచ్ కుంటం స్వర్ణలత, జడ్పిటిసి శామ్యూల్, సీనియర్ నాయకులు పాకలపాటి గాంధీ, రామన్నగూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐ టీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాలరావు,ఎస్సై సుధీర్, ఎమ్మార్వో సుబ్బారావు, ఇంజనీరింగ్ అధికారులు వెంకటేశ్వరరావు,రాజేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో, శ్రీనివాస్,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళ రావు,గ్రామజనసేనపార్టీఅధ్యక్షులు కోట అంజిబాబు, గోరంట్ల చంద్రశేఖర్, పెద్దింటి నాగు, స్థానిక పంచాయతీ సిబ్బంది,నాయకులు తదితరులున్నారు.





వర్షం సైతం లెక్కచేయకుండా ఆధ్యాత్మిక పార్కు కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.

## పేట చెన్నకేశవ స్వామి ఆలయంలో..కార్తీక మాసం శోభ

**కుందుర్పి , అక్టోబర్ 23 ,జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పిలో పురాతన , అత్యంత ఘన చరిత్ర కలిగిన గ్రామ నడిబొడ్డు వెలిసిన స్థానిక పేట చెన్నకేశవ స్వామి ఆలయంలో పరమ పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా. ఆలయంలో కార్తీక శోభ అత్యంత ఘనంగా ధర్మకర్త అర్చకులు భక్తదులును నడుమ నిర్వహించారు. తొలత సీత సమేత శ్రీ కోదండ రామ, లక్ష్మణ స్వామి , చెన్నకేశవ స్వామి సతీసమేతంగా ఉత్సవ మూర్తి విగ్రహాలకు వివిధ రకాల పూలమాలతో శోభాయ మానంగా అలంకరించారు. తద్వారా కార్తీక మాసంలో కార్తీక మాసం మొదటిరోజు కుందుర్పి బ్రాహ్మణ సంఘం వారిచే కార్తీక మాస పూజలు జరిగాయి. రెండవ రోజు కార్తీక మాసం సందర్భంగాఆలయంలోవిశేషపూజలునిర్వహించారు. భక్తాదులు భక్తిశ్రద్ధలతో నియమనిస్తితో స్వామివారి ఆలయంలో కార్తీకమాసం విశేష పూజలును అర్చకుడు ,సుబ్రహ్మణ్యం శాస్త్రి బాలా ధర్మకర్త



సత్యనారాయణ శాస్త్రి నరేష్,లు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా స్వామివారికి కుంకుమార్చన , పూజలు చేపట్టారు. భక్తాదులు స్వామివారిని దర్శించుకుని తమను చల్లగా దీవించాలని స్వామివారి అనుగ్రహం పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదలను , శెనగపప్పు ను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, ఏ,ఎన్, సత్యనారాయణ శాస్త్రి కుందుర్పి గ్రామ సర్పంచ్, మారుతీశ్వరి రామ్మూర్తి , గ్రామస్తులు , బ్రాహ్మణ సంఘ సభ్యులు, పాల్గొన్నారు

## బాలలపై లైంగిక దాడుల నిర్మూలనకు పోక్సో చట్టంపై అవగాహన






**జనసముద్రం న్యూస్,23అక్టోబర్,**
**జ్ఞానపురం, విశాఖపట్నం,**

“బాలలపై లింగిక దాడులు నివారించండి – పాక్సో చట్టం 2012” అనే అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం నిర్దేశానుసారం ఈ కార్యక్రమంలో బాలలపై లింగిక దాడులు రకాల గురించి, దుర్వినియోగదారులను గుర్తించడం, బాలలు జాగ్రత్తగా ఉండే మార్గాలు, మరియు పాక్సో చట్టం కింద న్యాయ పరిరక్షణలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

ప్రధాన వక్తగా శ్రీమతి పావని శర్మ పాల్గొని, పిల్లలు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఈ విషయం పై అవగాహన పెంపు ఎంత ముఖ్యమో వివరించారు.

శ్రీమతి అర్చనా సహ నిర్వాహకురాలిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని డా. కె. మాణిక్య కుమారి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సమన్వయం చేయగా, డా. సిస్టర్ షైజీ, కళాశాల ప్రిన్సిపాల్ మార్గదర్శకత్వం వహించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో 200 మందికి పైగా విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహిళా దొంగ అరెస్టు .చోరీ సొత్తు రికవరీ. ఎస్సై టి. సుధీర్ ద్వారకా తిరుమల .

**జనసముద్రం న్యూస్,అక్టోబర్ 23**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకా తిరుమల ఎస్సై టి.సుధీర్ తెలిపిన వివరాలు ప్రకారం ది 28.09.2025 వ తేదీ సాయంత్రం విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, తాళ్లవలస గ్రామానికి చెందిన గొడుగు సత్యవాణి భర్త నాగేశ్వరరావు అనే మహిళ తన 8 సం.ల వయస్సు గల కుమారుడితో కలసి రాళ్ళగుంట తన బంధువుల ఇంటికి ఒక శుభ కార్యానికి హాజరై తిరిగి వెళుతూ, ద్వారకాతిరుమల బస్టాండులో బస్సు ఎక్కే క్రమంలో తన బ్యాగులోని బంగారు మరియు వెండినగలుకలిగినపర్సునుఎవరోదొంగిలించినట్లుగా ఇచ్చిన పిర్యాదు పై ద్వారకాతిరుమల పోలిస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసారు.

భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు జె. విల్సన్ పర్యవేక్షణలో ద్వారకాతిరుమల ఎస్సై టి. సుదీర్ ,వారి సిబ్బందితో కలసి సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి పై కేసులో మహిళా దొంగ 1 వేములపల్లి దుర్గ w/o శివ 2.శివ కుమార్ వేములపల్లి నెల్లూరు జిల్లా , గొలగమూడి గ్రామం చెందిన వారిని ద్వారకాతిరుమల ఆర్టీసీ బస్టాండు వద్ద గురువారం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి బంగారం వస్తువులు 33.5 గ్రాముల బంగారం వస్తువులు మరియు 117 గ్రాముల వెండి వస్తువులు రికవరీ చేశారు .ఇంకా 2 బంగారు గాజులని నెల్లూరు అట్టిక గోల్డ్ లో పెట్టారు.వాటిని రికవరీ చేయవలసి ఉందని ఎస్సై తెలిపారు.



## మూఢనమ్మకాల వైపు ప్రజలు వెళ్లకుండా విజ్ఞానవంతులు కావాలి

## ప్రజల అవగాహనతోనే మూఢనమ్మకాలకు అడ్డుకట్ట.



**కుందుర్పి, అక్టోబర్ 23 జనసముద్రం :**

సమాజంలో బయటికి కొంతమంది ప్రజలు మూఢనమ్మకాలు వైపు వెళుతున్నారని, ఇకనైనా మూఢనమ్మకాలు వైపు వెళ్లకుండా విజ్ఞానవంతులు కావాలని, జన విజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు.

గురువారం మండల పరిధిలో పల్లె పల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకు ముకి టాలెంట్ పరీక్ష నిర్వహించారు.

మూఢనమ్మకాలకు అడ్డుకట్ట వేయాలంటే,, ప్రజలు ముఖ్యంగా అవగాహనతోనే చైతన్యవంతులు కావాలని జన జాగృతి చేశారు. ఈక్రమంలోనే ప్రధానోపాధ్యాయులు బి సి, తిమ్మప్ప ఉపాధ్యాయులు లక్ష్మన్న, జయశ్రీ మరియు విద్యార్థులు. మూఢ నమ్మకాలను పారద్రోలి విద్యార్థులను , ప్రజలను చైతన్యం చేయాడాకి, జన విజ్ఞాన వేదిక చాలా చక్కగా దోహదపడతాయి అన్నారు. మూఢనమ్మకాలవైపు ప్రజలు వెళ్లకుండా విజ్ఞానవంతులు కావడానికి జానవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని ప్రధానోపాధ్యాయులు తిమ్మప్ప ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక ,కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




H.O. Mobile : 9494184136

JANASAMUDRAM NEWS

Telugu Daily

RNI APTEL : 16151

Published by Rajeshwari Publications

www.janasamudram.com fb/janasamudram 9494184136